

ప్రజా వాయిస్

PRAJA VOICE
ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 02 | సంచిక:103 | ఎడిటర్: మేనం శ్యామ్ | మంగళవారం 03-11-2026 | పేజీలు: 10

సిరా చుక్క

ఇండియా కూటమి సర్ తో రాజకీయం
ఎన్డీఏ కూటమి రాజకీయంలోకి దిగింది
రాహుల్ గాంధీ రణ గర్జనకు ఆధారాలు
తెలంగాణపై బీజేపీ ఫోకస్
ఢిల్లీ పై రాహుల్ గాంధీ ఫోకస్
ఈ ప్రజా ఉద్యమంలో గెలిచేది ఎవరు ?
అమిత్ షా తెలంగాణ గడ్డపై అడుగు
భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ఫోకస్
పెంచిన బిజెపి
కెసిఆర్ ఏ సీఎం అంటున్న కేటీఆర్
తెలంగాణ ప్రజలు
అయోమయంలో ఉన్నారా ?
క్లియర్ కట్ గానే ప్రజలు ఉన్నారా ?
రానున్న గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో
గ్రాడ్యుయేట్లు ఎటువైపు ?
కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్
ఎన్నికల రంగంలోకి..
కేంద్రంలో అయితే మళ్లీ
బిజెపిని అంటున్న సంస్థలు
తెలంగాణలో ఆగమాగం
అవుతున్న నాయకులు
రేవంత్ బండి కేటీఆర్ లలో
ప్రజలు ఎటువైపు ఉంటారు ?

సూర్య కిరణ్ ,
నిజామాబాద్



తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యం!

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి
- కార్యకర్తలకు అమిత్ షా పిలుపు
- పటేల్ చొరవతోనే హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం
- ఓటు బచావో ర్యాలీ చొరబాటు దారులను కాపాడేందుకేనని విమర్శ
- ఎస్ఐఆర్, ఈవీఎంలపై రాహుల్‌కు పార్లమెంట్‌లో చర్చకు సవాల్
- కాంగ్రెస్ పదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణ
- తెలంగాణను ఏటీఎంగా మార్చారంటూ రేవంత్ సర్కారుపై ధ్వజం





ప్రజా వాయిస్, హైదరాబాద్: తెలంగాణలో అధికారమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ రాజకీయ కార్యాచరణను మరింత ఉధృతం చేస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించి బీజేపీ పాలన తీసుకురావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీజేపీ 'లోకతంత్ర బచావో.. అరాచకత హటావో' మహాపాదయాత్ర ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. హైదరాబాద్ సంస్థాన విలీనం నుంచి ప్రస్తుత రాజకీయ పరిణామాల వరకు పలు అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఎస్ఐఆర్, ఈవీఎంలు, అవినీతి ఆరోపణలపై ప్రతిపక్షాలకు సవాళ్లు విసిరారు.

పటేల్ చొరవతోనే హైదరాబాద్ విలీనం

హైదరాబాద్ చరిత్రను ప్రస్తావించిన అమిత్ షా.. స్వాతంత్ర్యం అనంతరం హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. నాడు నిజాం పాలకుడిని లొంగదీసుకుని హైదరాబాద్‌కు విముక్తి కల్పించింది పటేల్ చొరవేనని వ్యాఖ్యానించారు. దేశ ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన మహాపాదయాత్ర అబిడ్స్ మీదుగా మొజంజాహి మార్కెట్ వరకు సాగింది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు.

చొరబాటుదారులను కాపాడేందుకేనా?

ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన 'ఓటు బచావో' ర్యాలీపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ పేరుతో చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా అక్రమ చొరబాటుదారులకు ఓటు హక్కు దక్కకుండా చూస్తామని అన్నారు. మరణించిన వారి పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగాలా? ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లు ఉన్న వారిని గుర్తించకూడదా? నకిలీ ఓట్లను తొలగించకూడదా? అంటూ ప్రశ్నించారు. అర్హత లేని వ్యక్తుల

మిగతా 2లో

జోగిని సుధాకర్ హత్య కేసు ఛేదించిన పోలీసులు

- శిష్యులే హంతకులు.. పవన్, హర్షిత్ అరెస్ట్
- గొంతు నులిమి సుధాకర్‌ను హత్య చేసిన నిందితులు
- బంగారం, వెండి, నగదు, కారుతో పరారీ
- 1,319 గ్రాముల బంగారం, 3.6 కిలోల వెండి స్వాధీనం
- నిందితుల నుంచి రూ.9 లక్షల నగదు కూడా స్వాధీనం

2 లో



ఫాక్స్ సాగర్‌పై హైడ్రా కొరడా

- మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబ ఫామ్‌హౌస్ ప్రహరీ, గేటు తొలగింపు
- ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చిన 15 ఎకరాల భూమి గుర్తింపు
- అర కిలోమీటరు బండ్, ఇనుప కంచెలపైనా చర్యలు
- జీడిమెట్లలో మరో 20 ఎకరాల ఆక్రమణల తొలగింపు
- అడ్డుకునేందుకు ప్రయత్నించిన సుప్రీంకోర్టు లాయర్



ప్రజా వాయిస్, హైదరాబాద్: నగరంలోని చెరువుల పరిరక్షణే లక్ష్యంగా హైడ్రా మరోసారి ఆక్రమణలపై కొరడా ఝుళిపించింది. ఫాక్స్ సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణలను తొలగించే క్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కుటుంబానికి సంబంధించిన ఫామ్‌హౌస్ ప్రహరీ గోడతో పాటు గేటును అధికారులు తొలగించారు. దూలపల్లిలోని ఈ ఫామ్‌హౌస్ పరిధిలో సుమారు 15 ఎకరాల చెరువు భూమి కలిసినట్లు గుర్తించిన అధికారులు కూల్చివేతలు చేపట్టారు. దీంతోపాటు జీడిమెట్లలో మరో 20 ఎకరాల పరిధిలో ఆక్రమణలను తొలగించారు. సోమవారం జరిగిన ఈ పరిణామం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

15 ఎకరాల ఎఫ్‌టీఎల్ భూమి ఆక్రమణ

దూలపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 124లో మల్లారెడ్డి కుటుంబీకులకు సంబంధించిన ఫామ్‌హౌస్ ఉంది. ఈ ఫామ్‌హౌస్ ప్రహరీలోకి ఫాక్స్ సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని సుమారు 15 ఎకరాల భూమి వచ్చినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో మట్టిని నింపి భూమి ఎత్తును పెంచడంతో పాటు ప్రహరీ గోడ, ప్రవేశ ద్వారం వద్ద గేటును ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. దీంతో అధికారులు ప్రహరీ గోడ, గేటును తొలగించారు.



అర కిలోమీటరు బండ్ తొలగింపు

చెరువులో మరోవైపు కూడా ఆక్రమణలపై హైడ్రా చర్యలు చేపట్టింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో దాదాపు అర కిలోమీటరు మేర నిర్మించిన బండ్‌ను తొలగించడంతో పాటు దానికి ఆనుకుని ఉన్న ఫామ్‌హౌస్ ప్రహరీ గోడను కూల్చివేశారు. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఇనుప కంచెలను సైతం తొలగించారు. చెరువు నీటి నిల్వ ప్రాంతంలో మట్టిని నింపి నిర్మాణాలు చేపట్టడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణించారు.

మిగతా 2లో

చెత్త కనిపిస్తే చర్యలు తప్పవు

- పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ హైదరాబాద్ నిర్మించాలి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు
- ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ తప్పనిసరి
- నిర్లక్ష్యం వహించే సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు
- నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక వ్యవస్థ
- పార్కులు, నిర్మాణ పనులకు గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలు
- ట్రాఫిక్ కష్టాల నివారణకు అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లు



2 లో

అమిత్ షాతో మెగాస్టార్, రామ్‌చరణ్ భేటీ?

- ఐటీసీ కాకతీయలో లంచ్ మీటింగ్‌కు ఆహ్వానం
- రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ
- చిరంజీవి, రామ్‌చరణ్‌తో భేటీ కానున్నారంటూ ప్రచారం
- సమావేశానికి పవన్ కళ్యాణ్ కూడా హాజరవుతారనే వార్తలు
- గతంలో ఢిల్లీలో అమిత్ షాను కలిసిన మెగా తండ్రీకొడుకులు
- మర్యాదపూర్వక భేటీనా.. రాజకీయ వ్యూహమా?



ప్రజా వాయిస్, హైదరాబాద్: కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు తెరలేపింది. మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌లతో అమిత్ షా భేటీ కానున్నారనే ప్రచారం ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకుంది. బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో ఏర్పాటు చేసిన లంచ్ సమావేశానికి మెగా కుటుంబానికి ఆహ్వానం అందినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారనే ప్రచారం మరింత ఆసక్తిని పెంచుతోంది.

లంచ్ మీటింగ్‌పై ఉత్కంఠ

హైదరాబాద్ పర్యటనలో భాగంగా అమిత్ షా చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌లో ప్రముఖులతో లంచ్ సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో చిరంజీవి, రామ్‌చరణ్‌లతో భేటీ అంశం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ సమావేశం మర్యాదపూర్వకంగా జరుగుతుందా? లేక తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు సంబంధించిన అంశాలు

మిగతా 2లో

హైదరాబాద్ మెట్రో రెండో దశకు రూ.275 కోట్లు

- విస్తరణ పనులకు రూ.150 కోట్లు
- రుణాల చెల్లింపులకు రూ.125 కోట్లు
- మెట్రో సెకండ్ ఫేజ్‌కు కేంద్రం నుంచి ఆర్థిక కేటాయింపు
- తొలుత 5 కారిడార్లతో 76.4 కి.మీ. విస్తరణ ప్రతిపాదన
- తాజాగా 7 కారిడార్లతో 122.9 కి.మీ.కు ప్రణాళిక
- విస్తృత ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.38,595 కోట్లు
- ఎయిర్‌పోర్టు, పాతబస్తీ, మేడ్చల్‌కు మెట్రో కనెక్టివిటీ

2 లో



ఢిల్లీలో కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం

- మంత్రి తీరుపై ఎమ్మెల్యే ఫిర్యాదుకు సిద్ధం
- నామినేటెడ్ పోస్టులు, పార్టీ నియామకాలే వివాదానికి కారణం?
- షాంగ్రిలా హోటల్ లాబీలో మాటామాటా.
- మంత్రి దుర్భాషలాడి, దాడి చేస్తానని బెదిరించారంటూ ఎమ్మెల్యే ఆరోపణ
- ఏఐసీసీ, టీపీసీసీకి ఫిర్యాదు చేసేందుకు సన్నాహాలు



ప్రజా వాయిస్, న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల నియామకాల అంశం నేతల మధ్య విభేదాలకు దారితీసింది. ఈ క్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మధ్య న్యూఢిల్లీలో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. మంత్రి తనను దుర్భాషలాడారని, భౌతిక దాడికి పాల్పడతానని బెదిరించారని ఎమ్మెల్యే ఆరోపించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై ఏఐసీసీ, టీపీసీసీకి ఫిర్యాదు చేసేందుకు ఆయన సిద్ధమవుతున్నారు.

షాంగ్రిలా హోటల్‌లో వాగ్వాదం

న్యూఢిల్లీలోని షాంగ్రిలా హోటల్ లాబీలో ఇరువురు నేతల మధ్య ఈ ఘటన జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ నాయకుల సమక్షంలోనే మంత్రి తనపై అభ్యంతరకరమైన భాష ఉపయోగించారని లక్ష్మీకాంతారావు తన అనుచరుల వద్ద చెప్పినట్లు సమాచారం. ఈ పరిణామంతో అక్కడున్న పలువురు నేతలు విస్మయానికి గురైనట్లు తెలుస్తోంది.

పార్టీ పదవుల నియామకాలే వివాదం

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకం తోపాటు ఇతర పార్టీ పదవుల భర్తీ విషయంలో గత కొన్ని వారాలుగా ఇరువురు నేతల మధ్య విభేదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. పార్టీ నియామకాల వ్యవహారాల్లో

మిగతా 2లో

అమిత్ షాతో మెగాస్టార్, రామ్‌చరణ్ భేటీ?

మొదటి పేజీ తరువాయి

చర్చకు వస్తాయా? అన్నది ఆసక్తికరంగా మారింది.

రాజకీయ కోణంలోనూ చర్చ

ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ, జనసేన పార్టీలు ఎన్డీయే కూటమిలో భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పవన్ సోదరుడు చిరంజీవి, ఆయన కుమారుడు రామ్‌చరణ్‌లతో అమిత్ షా భేటీ వార్తలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే ఈ సమావేశంలో రాజకీయ అంశాలు చర్చిస్తారనే ప్రచారానికి ఇప్పటివరకు స్పష్టమైన ఆధారాలు లేవు. బీజేపీ వర్గాలు మాత్రం ఈ భేటీని మర్యాదపూర్వక సమావేశంగానే అభివర్ణిస్తున్నట్లు సమాచారం.

గతంలోనూ ఢిల్లీలో భేటీ

గతంలోనూ చిరంజీవి, రామ్‌చరణ్ అమిత్ షాను కలిశారు. 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన అనంతరం వీరిద్దరూ ఢిల్లీకి వెళ్లి కేంద్ర హోంమంత్రిని కలిశారు. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినిమాకు గుర్తింపు తీసుకొచ్చినందుకు ఆ సందర్భంగా అమిత్ షా వారిని అభినందించారు. ఇప్పుడు మరోసారి హైదరాబాద్ వేదికగా భేటీ కానున్నారనే ప్రచారం నేపథ్యంలో అప్పటి సమావేశం కూడా చర్చకు వస్తోంది.

మహాపాదయాత్ర వేళ భేటీపై ఆసక్తి

మరోవైపు తెలంగాణలో బీజేపీ తన రాజకీయ కార్యకలాపాలను విస్తరిస్తున్న సమయంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 'లోకతంత్ర బచావో.. అరాచకత హటావో' నినాదంతో బీజేపీ నిర్వహించిన మహాపాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి మొజంజాహి మార్కెట్ వరకు సాగిన ఈ కార్యక్రమం నేపథ్యంలో మెగా కుటుంబంతో భేటీ వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మొత్తంగా అమిత్ షా, చిరంజీవి, రామ్‌చరణ్‌ల సమావేశం జరుగుతుందా? పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారా? అన్న అంశాలపై సినీ, రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

చెత్త కనిపిస్తే చర్యలు తప్పవు



ప్రజా వాయిస్, హైదరాబాద్:భాగ్యనగరాన్ని పరిశుభ్రతలో దేశానికే ఆదర్శంగా నిలపడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త పేరుకుపోకూడదని, ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేపట్టాలని స్పష్టం చేశారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. మరోవైపు నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని, తాగునీటి వృథాను అరికట్టేందుకు గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలను విస్తరించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఇంటింటికీ చెత్త సేకరణ తప్పనిసరి

హైదరాబాద్‌లో పారిశుధ్య నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పారిశ్రామిక ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులపై చర్చించారు. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రతిరోజూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించేలా పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సేకరించిన చెత్తను సైతం సక్రమంగా తరలించే బాధ్యత అధికారులే తీసుకోవాలని స్పష్టం చేశారు.

నిర్మాణ వ్యర్థాలకు ప్రత్యేక ఏర్పాట్లు

భవన నిర్మాణాలు, రోడ్ల పనుల నుంచి వెలువడే వ్యర్థాలను రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో పడేయకుండా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నిర్మాణ వ్యర్థాలను సేకరించి తరలించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతాల్లోనూ చెత్త సేకరణ సమర్థంగా జరిగేలా ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. నివాస ప్రాంతాలతో పాటు పారిశ్రామిక ప్రాంతాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.

తాగునీటికి బదులుగా గ్రీన్ వాటర్

నగరంలో తాగునీటి వినియోగాన్ని తగ్గించి, శుద్ధి చేసిన మురుగు నీటిని ఇతర అవసరాలకు వినియోగించాలని రేవంత్ రెడ్డి సూచించారు. పార్కుల నిర్వహణ, నిర్మాణ పనులు, ల్యాండ్‌స్కేపింగ్, గార్డెనింగ్ అవసరాలకు తాగునీటిని ఉపయోగించకూడదని చెప్పారు. ఇందుకోసం జలమండలి అందుబాటులోకి తెచ్చిన గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే తొలివిడతలో 19 మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నుంచి 28 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధుల్లోనూ ఈ సేవలను విస్తరించాలని సూచించారు.

ట్రాఫిక్‌కు చెక్ పెట్టేలా ప్రణాళికలు

నగరవాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ట్రాఫిక్ రద్దీ ఒకటని సీఎం పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రధాన రహదారులపై వాహనాలు బారులు తీరుతున్నాయని, సిగ్నళ్ల వద్ద ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తోందని అన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత వరకు సిగ్నల్ ఫ్రీ ట్రాఫిక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.

ఆచరణలోకి వస్తే నగరానికి ఊరట

వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌లో పారిశుధ్యం, ట్రాఫిక్ నిర్వహణ కీలకంగా మారుతున్నాయి. ఒకవైపు చెత్త సమస్యను నియంత్రిస్తూ, మరోవైపు తాగునీటిని ఆదా చేయడం, రహదారులపై ప్రయాణ సమయాన్ని తగ్గించేలా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు సీఎం నిర్దేశించిన లక్ష్యాలపై సంబంధిత శాఖలు కార్యాచరణ రూపొందించాల్సి ఉంది. ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలైతే నగర వాసులకు పారిశుధ్యం, రవాణా పరంగా గణనీయమైన ఊరట లభించే అవకాశం ఉంది.

ఫాక్స్ సాగర్‌పై హైడ్రా కొరడా

మొదటి పేజీ తరువాయి

జీడిమెట్లలో

మరో 20 ఎకరాలు

హైడ్రా చర్యలు దూలపల్లికే పరిమితం కాలేదు. జీడిమెట్ల పరిధిలోని సర్వే నంబర్లు 41, 42లో ఫాక్స్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తున్న సుమారు 20 ఎకరాల భూమి చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను కూడా తొలగించారు. ఒకే రోజు చెరువు పరిసరాల్లోని పలు ప్రాంతాల్లో ఆక్రమణలపై అధికారులు చర్యలు తీసుకున్నారు

కూల్చివేతలను అడ్డుకునే యత్నం

ఈ కూల్చివేతల సమయంలో సుప్రీంకోర్టు న్యాయవాది సొరబ్‌రాజ్ వర్మ అధికారుల చర్యలను అడ్డుకునేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. తన తండ్రి దీపక్ వర్మ, పినతండ్రి ప్రశాంత్ వర్మలకు వారసుడిగా ఆస్తిపై హక్కులు ఉన్నాయని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులను చూపించిన హైడ్రా అధికారులు తమ చర్యలను కొనసాగించి, ఆక్రమణలుగా గుర్తించిన నిర్మాణాలను తొలగించారు.

చెరువు పునరుద్ధరణపై దృష్టి

నగర విస్తరణతో జలవనరుల చుట్టూ పెరుగుతున్న ఆక్రమణలు, మట్టి నింపి చేపడుతున్న నిర్మాణాలు చెరువుల ఉనికికే ముప్పుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫాక్స్ సాగర్ చెరువు అసలు హద్దులను పునరుద్ధరించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని కాపాడటం లక్ష్యంగా హైడ్రా చర్యలు చేపడుతోంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధుల్లోని ఆక్రమణలను తొలగించడంతో పాటు చెరువు పునరుద్ధరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయ ప్రముఖుల కుటుంబాలకు సంబంధించిన నిర్మాణాలపైనా చర్యలు చేపట్టడంతో చెరువుల పరిరక్షణపై హైడ్రా వైఖరి మరోసారి చర్చనీయాంశమైంది.

ఢిల్లీలో కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం

మొదటి పేజీ తరువాయి

జుక్కల్ ఎమ్మెల్యే జోక్యంపై మంత్రి అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

అధిష్ఠానానికి ఫిర్యాదు?

ఢిల్లీలో జరిగిన పరిణామాన్ని ఎమ్మెల్యే లక్ష్మీకాంతా రావు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రి తీరుపై ఏఐసీసీ, టీపీసీసీ నాయకత్వానికి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తోపాటు పలువురు మంత్రులు పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీలోనే ఉన్నారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు ఈ వాగ్వాదాన్ని ప్రత్యక్షంగా చూసినట్లు సమాచారం. ఇరువురు నేతల మధ్య చోటుచేసుకున్న ఈ పరిణామం రాష్ట్ర కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యం!

మొదటి పేజీ తరువాయి

పేర్లు ఓటర్ల జాబితాలో ఉండకూడదని స్పష్టం చేశారు.

రాహుల్‌కు పార్లమెంట్‌లో సవాల్

ఎస్ఐఆర్ ప్రక్రియను కాంగ్రెస్ వ్యతిరేకించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. ఓటర్ల జాబితాలో అక్రమ నమోదులను తొలగించేందుకు చేపట్టిన ప్రక్రియను రాజకీయంగా అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ ద్వారా పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగించారన్న ప్రతిపక్షాల విమర్శలను తోసిపుచ్చారు. ఈ అంశంతో పాటు ఈవీఎంలపై ఉన్న సందేహాలపైనా పార్లమెంట్‌లో చర్చించేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని, రాహుల్ గాంధీ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనప్పుడల్లా ఈవీఎంలపై కాంగ్రెస్ విమర్శలు చేయడం అలవాటుగా మారిందని వ్యాఖ్యానించారు. ఈవీఎంలలో లోపాలు ఉంటే తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలా అధికారంలోకి వచ్చిందని ప్రశ్నించారు. కేరళ, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలను కూడా ప్రస్తావించారు.

కాంగ్రెస్‌పై రూ.12 లక్షల కోట్ల ఆరోపణలు

కాంగ్రెస్ పదేళ్ల కేంద్ర పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని అమిత్ షా ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనలో ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని పేర్కొన్నారు. మాక్ పార్లమెంట్ పేరుతో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలపైనా విమర్శలు చేశారు. సోనియా గాంధీని ఉద్దేశించి వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ ఏటీఎంగా మారింది

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణను ఏటీఎంలా మార్చారని, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పేర్లతో 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఈ డబ్బులు ఎక్కడికి వెళ్తున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ అవినీతిని అడ్డుకోవడం బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల వల్ల సాధ్యం కాదని, బీజేపీ మాత్రమే అడ్డుకోగలదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. పేదలు, రైతులు, యువత సంక్షేమానికి బీజేపీ కట్టుబడి ఉంటుందని చెప్పారు. దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.

బీజేపీ అధికారంలోకి రావాలి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించి బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ అరాచకత్వాన్ని అంతం చేయాలని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మహాపాదయాత్ర ద్వారా రాష్ట్రంలో పార్టీ రాజకీయ కార్యాచరణను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. జాతీయ స్థాయిలో ఎస్ఐఆర్, ఈవీఎంల అంశాలపై కాంగ్రెస్‌తో వాదనకు దిగుతూనే.. తెలంగాణలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారితీశాయి.

పెట్టుబడి ఆశతో రూ.29 లక్షలు పోగొట్టుకున్న కానిస్టేబుల్

- **ఫేస్‌బుక్ పరిచయంతో సైబర్ వలలోకి**
- **అధిక లాభాల పేరుతో మోసం**
- **డబ్బులు విత్‌డ్రా చేయాలంటే మరో రూ.12 లక్షలు చెల్లించాలని ఒత్తిడి**

ప్రజా వాయిస్, హైదరాబాద్:అధిక లాభాలు వస్తాయన్న ఆశతో ఆన్‌లైన్ పెట్టుబడులు పెట్టిన ఓ కానిస్టేబుల్ సైబర్ నేరగాళ్ల చేతిలో రూ.29 లక్షలు పోగొట్టుకున్నారు. ఫేస్‌బుక్‌లో పరిచయమైన యువతి మాటలు నమ్మి పెట్టుబడి పెట్టిన ఆయన.. చివరకు మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు.

ఫేస్‌బుక్‌లో పరిచయం

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నివాసముంటూ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీకాంత్‌కు కొద్దిరోజుల క్రితం ఫేస్‌బుక్‌లో సుకన్యరెడ్డి అనే యువతి పరిచయమైంది. కొంతకాలం ఇద్దరి మధ్య స్నేహం కొనసాగిన అనంతరం ఆమె శ్రీకాంత్‌కు దార్విన్ ఎక్స్ గ్లోబల్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాలని సూచించింది. ఈ యాప్ ద్వారా అధిక లాభాలు పొందవచ్చని నమ్మించింది.

రూ.12 లక్షలు కడితేనే విత్‌డ్రా

యువతి మాటలు నమ్మిన శ్రీకాంత్ విడతలవారీగా మొత్తం రూ.29 లక్షలు పెట్టుబడిగా పెట్టారు. యాప్‌లో లాభాలు వచ్చినట్లు కనిపించినప్పటికీ, ఆ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునేందుకు మరో రూ.12 లక్షలు చెల్లించాలని సుకన్య రెడ్డి షరతు విధించింది. దీంతో అనుమానం వచ్చిన శ్రీకాంత్ తాను సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించారు.

కేసు నమోదు చేసిన పోలీసులు

దీంతో బాధితుడు సైబర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫేస్‌బుక్ పరిచయాలు, అధిక లాభాల ఆశతో వచ్చే పెట్టుబడి ప్రతిపాదనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యే లక్ష్యం

- **సినీ నటి మంచు లక్ష్మి.**
- **ఉమ్మడి మెదక్ జిల్లాలో 48 ప్రభుత్వ పాఠశాలల దత్తత**
- **చౌటకూర్‌లో డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్ ప్రారంభం**
- **అత్యాధునిక సాంకేతికతతో విద్యాబోధనకు చర్యలు**



ప్రజా వాయిస్, సంగారెడ్డి:గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించడమే తన లక్ష్యమని ప్రముఖ సినీ నటి మంచు లక్ష్మి తెలిపారు. నిరుపేద విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు తన ట్రస్ట్ ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లాలో 48 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్నట్లు వెల్లడించారు.స్మార్ట్ క్లాస్‌రూమ్ ప్రారంభంసంగారెడ్డి జిల్లాలో పర్యటిస్తున్న మంచు లక్ష్మి.. చౌటకూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 'టీచ్ ఫర్ చేంజ్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు.ఆధునిక సాంకేతికతో విద్యాబోధనగ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు పాఠశాలల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు మంచు లక్ష్మి తెలిపారు. ఇందులో భాగంగా స్మార్ట్ ఎల్ఈడీ టీవీలు, డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయడంతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు.

జోగిని సుధాకర్ హత్య కేసు ఛేదించిన పోలీసులు

ప్రజా వాయిస్, యాదాద్రి భువనగిరి: చౌటుప్పల్‌లో సంచలనం సృష్టించిన జోగిని సుధాకర్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా గుర్తించిన పవన్, హర్షిత్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 1,319 గ్రాముల బంగారం, 3.6 కిలోల వెండి, రూ.9 లక్షల నగదుతో పాటు హత్యకు అనంతరం తీసుకెళ్లిన కారును స్వాధీనం చేసుకున్నారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించి పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

సుధాకర్ వద్ద శిష్యులుగా చేరి..

పోలీసుల కథనం ప్రకారం.. జోగిని సుధాకర్ అసలు పేరు రాళ్లబండ సుధాకర్. యాదాద్రి భువనగిరి జిల్లా నంస్థాన్ నారాయణపూర్ మండలం పుట్టపాక ఆయన స్వస్థలం. జోగినిగా, పండుగల సమయంలో పూజారిగా పనిచేస్తూ చౌటుప్పల్‌లో నివసించేవారు. అవివాహితుడైన ఆయన తన బంధువులకు చెందిన ఇద్దరు పిల్లలను దత్తత తీసుకున్నారు. తరచూ అసోంలోని కామాఖ్య శక్తిపీఠాన్ని సందర్శించే సుధాకర్ వద్ద ఉత్తరప్రదేశ్‌కు చెందిన పవన్, హర్షిత్ శిష్యులుగా చేరారు.

గొంతు నులిమి హత్య.. దోపిడీ

ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి సుధాకర్ గొంతు నులిమి హత్య చేసిన నిందితులు.. ఆయన వద్ద ఉన్న బంగారం, వెండి, నగదుతో పాటు కారును తీసుకుని పరారయ్యారు. ఈ ఘటనపై సుధాకర్ బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సీసీటీవీతో చిక్కిన నిందితులు

సుధాకర్ నివాసం పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన పోలీసులు పవన్, హర్షిత్‌లను నిందితులుగా గుర్తించారు. అనంతరం కారులో పరారవుతున్న వారిని పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి దోచుకున్న సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి హత్యకు గల కారణాలు, దోపిడీకి సంబంధించిన ఇతర వివరాలపై విచారణ కొనసాగిస్తున్నారు.



అమిత్ షా పర్యటన కాంగ్రెస్‌పై విమర్శలకే పరిమితం

- **విభజన హామీలపై ఎందుకు మాట్లాడలేదు?**
- **కేంద్ర నిధులు, పన్నుల లెక్కలు చెప్పాలి**
- **ఎస్ఐఆర్‌పై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమా?**
- **ఎల్‌నినో కరవుపై తక్షణ సాయం అందించాలి**

ప్రజా వాయిస్, హైదరాబాద్:హైదరాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే పరిమితమైందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కాంగ్రెస్‌పై అనేక ఆరోపణలు చేసిన అమిత్ షా.. తెలంగాణకు సంబంధించిన విభజన హామీలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధు లెన్ని, ఇక్కడి నుంచి వసూలు చేస్తున్న పన్నులెన్నో వెల్లడించాలని డిమాండ్ చేశారు.

బీజేపీ హామీలపై సమాధానం చెప్పాలి

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని పొన్నం స్పష్టం చేశారు. అదే సమయంలో బీజేపీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు నెలవారీ పింఛన్లు, ఉచిత విద్యుత్, ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు, పెట్రోల్ ధరను రూ.50కి తగ్గిస్తామన్న హామీలు ఏమయ్యాయని నిలదీశారు.

కరవుపై కేంద్రం స్పందించాలి

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో కరవు పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని మంత్రి కోరారు. దేశంలో 12 ఏళ్ల బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిందని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాం గ్రెస్ పోరాటం కొనసాగిస్తోందని పేర్కొన్నారు.

ఎస్ఐఆర్‌పై చర్చకు సవాల్

విదేశీయుల ఓట్లు తొలగించామని బీజేపీ నేతలు చెబుతున్నారని, అయితే ఎంతమందిని దేశం నుంచి పంపించారో అమిత్ షా వెల్లడించాలని పొన్నం ప్రశ్నించారు. చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఓట్ల తొలగింపుపైనే తమ అభ్యంతరమని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమా అంటూ అమిత్ షాకు సవాల్ విసిరారు.

కార్పొరేట్లకు దేశ సంపద

బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యాలయాల నుంచే ఓట్ల తొలగింపు దరఖాస్తుల పంపిణీ జరుగుతోందని పొన్నం ఆరోపించారు. ప్రధాని మోదీ, అమిత్ షా పాలనలో దేశ సంపదను అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. దేశంలో మోదీ, అమిత్ షా ట్యాక్స్ నడుస్తోందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో అమిత్ షా పర్యటన పూర్తిగా విఫలమైందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

హైదరాబాద్ మెట్రో రెండో దశకు రూ.275 కోట్లు

ప్రజా వాయిస్, హైదరాబాద్:హైదరాబాద్ నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత విస్తరించే దిశగా మెట్రో రైలు రెండో దశకు సంబంధించి కీలక ఆర్థిక కేటాయింపు వెలువడింది. మెట్రో విస్తరణ పనులు, ప్రాజెక్టు రుణాల చెల్లింపుల కోసం కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.275 కోట్లను మంజూరు చేసింది. ఇందులో రెండో దశ విస్తరణ పనుల కోసం రూ.150 కోట్లు, గతంలో తీసుకున్న రుణాల చెల్లింపుల కోసం మరో రూ.125 కోట్లు కేటాయించింది. ఈ మేరకు పరిపాలనాపరమైన ఉత్తర్వులు జారీ అయ్యాయి. నగరంలో మెట్రో సేవలను మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఎదురుచూస్తున్న ప్రజలకు ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.

తొలుత ఐదు కారిడార్లతో ప్రతిపాదన

హైదరాబాద్ మెట్రో రెండో దశను తొలుత ఐదు కారిడార్లతో 76.4 కిలోమీటర్ల మేర నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టుకు రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళిక రూపొందించారు. 2024లో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనాపరమైన ఆమోదం తెలిపి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. అయితే నగర విస్తరణ, పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టు పరిధిని మరింత పెంచాలని నిర్ణయించింది.

ఏడు కారిడార్లతో 122.9 కి.మీ.

తాజా ప్రతిపాదనలో భాగంగా ఏడు కారిడార్లతో 122.9 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను (డీపీఆర్) రూ.38,595 కోట్ల అంచనా వ్యయంతో కేంద్రానికి సమర్పించింది. ఈ ఏడాది మే నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఈ వివరాలను వెల్లడించింది. రెండో దశకు కేంద్రం ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కోరారు.

శివారు ప్రాంతాలకు కనెక్టివిటీ

రెండో దశలో శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో కనెక్టివిటీ కల్పించడంతో పాటు పశ్చిమ హైదరాబాద్‌లోని కోకాపేట నియోపోలిస్ వరకు విస్తరించాలని ప్రతిపాదించారు. పాతబస్తీలో చాంద్రాయణగుట్ట వరకు మెట్రో మార్గాన్ని తీసుకెళ్లే ప్రణాళిక ఉంది. మియాపూర్ నుంచి పటాన్‌చెరు, ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్, మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలకు కూడా మెట్రో సేవలను విస్తరించే ప్రతిపాదనలు ఉన్నాయి.

ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం?

రెండో దశ కారిడార్లు అందుబాటులోకి వస్తే నగరంలోని ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, రోజువారీ ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడే అవకాశం ఉంది. ముఖ్యంగా శివారు ప్రాంతాల నుంచి ప్రధాన నగరానికి రాకపోకలు సులభతరం కావడంతో పాటు రోడ్లపై వాహనాల రద్దీ తగ్గే అవకాశం ఉంటుంది. అయితే విస్తృత ప్రతిపాదన అమలుకు కేంద్ర అనుమతులు, భారీ స్థాయిలో నిధుల సమీకరణ, నిర్మాణ ఒప్పందాలు కీలకం కానున్నాయి. తాజాగా కేటాయించిన రూ.275 కోట్లు మెట్రో ప్రాజెక్టు ఆర్థిక కార్యాచరణలో ఒక ముందడుగుగా నిలిచాయి.



90 ఏళ్ల వృద్ధురాలి భూమిపై కబ్జా యత్నం!

- 6.38 ఎకరాల భూమి కోసం వృద్ధురాలి న్యాయపోరాటం
- అధికారుల సమక్షంలోనే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపణ
- పోలీసు రక్షణతో పంచనామా నిర్వహించాలని వేడుకోలు

ప్రజా వాయిస్ / వికారాబాద్ జిల్లా బ్యూరో: తనకు చెందిన భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని 90 ఏళ్ల వృద్ధురాలు గంజి హనుమమ్మ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. చౌడాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 42/ఏ లో ఉన్న 6 ఎకరాల 38 గుంటల భూమి తమకు సంబంధించినదని ఆమె పేర్కొన్నారు.ఈ భూమికి సంబంధించి అక్టోబర్ 30న తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ విచారణ, పంచనామా నిర్వహించేందుకు వచ్చినప్పటికీ కొందరు అడ్డంకులు సృష్టించారని ఫిర్యాదులో ఆరోపించారు. తన వయోభారాన్ని ఆసరాగా చేసుకొని భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా భూమిని పరిశీలించి పంచనామా పూర్తి చేయాలని, పోలీసు రక్షణ కల్పించి తనకు న్యాయం చేయాలని (రెవెన్యూ) అదనపు కలెక్టర్‌ను కోరారు.భూమి కోసం న్యాయ పోరాటం చేస్తున్న వృద్ధురాలికి బీసీ, ఎస్సీ,ఎస్టీ జేఏసీ నాయకులు కృష్ణ మహరాజ్ మద్దతుగా నిలిచారు.

మంథని పోలీస్ స్టేషన్‌లో ఏం జరుగుతోంది?

- కేసుల దర్యాప్తుపై అనేక ప్రశ్నలు
- ఎస్ ఐ పనితీరుపై ఆరోపణలు
- ఉన్నతాధికారులు విచారణ జరపాలని మంథని ప్రజల డిమాండ్



ప్రజా వాయిస్ మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంటున్న కొన్ని ఘటనలు, వాటిపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజల్లో పలు ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సివిల్ వ్యవహారాల్లో ఎస్ఐ పాత్ర, క్రిమినల్ కేసుల దర్యాప్తు, నిందితులపై తీసుకుంటున్న చర్యల విషయంలో ఆరోపణలు వినిపిస్తుండటంతో పోలీస్ శాఖ పనితీరుపై చర్చ మొదలైంది. గతంలో పోతారం గ్రామంలో జరిగిన రాడ్ల దొంగతనం ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? నిందితులను గుర్తించారా? కేసు దర్యాప్తు ఏ దశలో ఉంది? అనే విషయాలపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఘటన జరిగి ఇంతకాలమైనా కేసు పురోగతిపై స్పష్టత లేకపోవడానికి కారణాలేమిటని నిలదీస్తున్నారు. అదేవిధంగా, గత నెల రోజుల క్రితం ముగ్గురు వ్యక్తులు గంజాయితో పట్టుబడినప్పటికీ వారిపై కేసులు నమోదు చేయకుండా వదిలేశారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ ఘటనలో వాస్తవాలు ఏమిటి? అసలు పోలీసుల దృష్టికి ఈ విషయం వచ్చిందా? వచ్చినట్లయితే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

అధికార పార్టీకి చెందిన ఆ నలుగురు ఎవరు?

మంథని పోలీస్ స్టేషన్‌లో కేసుల విషయంలో అధికార పార్టీకి చెందిన నలుగురు వ్యక్తుల సూచనలు, సిఫారసుల మేరకే ఎస్ఐ వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. సదరు వ్యక్తులు ఏ విధంగా చెబితే ఆ విధంగానే పోలీసుల వ్యవహారశైలి ఉంటోందనే చర్చ స్థానికంగా సాగుతోంది. అసలు ఆ నలుగురు ఎవరు? పోలీస్ స్టేషన్ వ్యవహారాల్లో వారి పాత్ర ఏమిటి? కేసుల నమోదు, దర్యాప్తు, చర్యలపై వారి ప్రభావం ఉందా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలపై ఇప్పటివరకు అధికారిక నిర్ధారణ లేదు.

సివిల్ వ్యవహారాల్లో ఎస్ ఐ జోక్యం ఎంతవరకు?

సివిల్ వివాదాలకు సంబంధించి కూడా ఎస్ఐ వ్యవహారశైలిపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. సివిల్ వ్యవహారాల్లో చట్టపరమైన పరిధిని దాటి జోక్యం చేసుకుంటున్నారా? ఇరువర్గాల వాదనలు సమానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఎన్ని కేసులు పరిష్కరించారు.. ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి?

ఎస్ఐ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ని కేసులు నమోదయ్యాయి? ఎన్ని కేసులను ఛేదించారు? ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి? ముఖ్యమైన కేసుల దర్యాప్తులో ఎంత పురోగతి సాధించారు? అనే వివరాలను పోలీస్ శాఖ వెల్లడించాలని ప్రజలు, మేధావులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి.. ఆరోపణలపై విచారణ జరపాలి

మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐపై వస్తున్న ఆరోపణలను ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు తేల్చాలని మేధావులు కోరుతున్నారు. పోతారం దొంగతనం కేసు, గంజాయి వ్యవహారంపై వినిపిస్తున్న ఆరోపణలు, సివిల్ వివాదాల్లో పోలీసుల పాత్ర, రాజకీయ జోక్యం ఉందన్న ప్రచారంపై సమగ్ర విచారణ చేపట్టాలని సూచిస్తున్నారు. ఆరోపణల్లో వాస్తవం ఎంత? అవాస్తవం ఎంత? అనేది నిష్పక్షపాతంగా తేల్చి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ వ్యవస్థపై అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమవుతున్నప్పుడు వాటిని ఉన్నతాధికారులు నిర్లక్ష్యం చేయకుండా సమీక్షించాల్సిన అవసరం ఉంది. మంథని పోలీస్ స్టేషన్ పనితీరుపై సమగ్ర పరిశీలన జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని మేధావులు డిమాండ్ చేస్తున్నారు.



రైతులకు న్యాయం జరిగే వరకు పోరుబాట ఆగదు!

- భూసేకరణ హామీలు అమలు చేయాలి
- బాధిత రైతులకు అండగా అఖిలపక్షం12వ వార్డు కౌన్సిలర్ అమరరాపు ప్రవీణ్

ప్రజా వాయిస్ | హుజూర్‌నగర్ | నవంబర్ 2 వ్యవసాయ కళాశాల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని హుజూర్‌నగర్ 12వ వార్డు కౌన్సిలర్ అమరరాపు ప్రవీణ్ స్పష్టం చేశారు.మున్సిపాలిటీ పరిధిలోని 1041 సర్వే నంబర్‌కు సంబంధించి భూసేకరణ బాధిత రైతులకు నష్టపరిహారంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, అర్హులైన కుటుంబాల పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.భూసేకరణ, పరిహారం చెల్లింపులపై సమగ్ర విచారణ జరిపి, బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని చెల్లించడంతో పాటు, అర్హులైన వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల సమస్య రాజకీయాలకు అతీతమైనదని, అన్ని రాజకీయ పార్టీల నాయకులు విభేదాలను పక్కనపెట్టి అఖిలపక్ష ఐక్యతతో రైతులకు అండగా నిలవాలని ప్రవీణ్ పిలుపునిచ్చారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా పోరాడుతామని, బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ శీలం శ్రీను నాగమణి, 7వ వార్డు కౌన్సిలర్ వల్లపు నాగరాజు, 15వ వార్డు కౌన్సిలర్ శ్రీనాథ్ సుజాత, 16వ వార్డు కౌన్సిలర్ చిట్టిపోతుల రమేష్‌తో పాటు భూసేకరణ బాధిత రైతులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలకు అధికారుల సమాధి

- నాటకుండానే ఎండిన మొక్కలు
- లక్షల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరేనా.?
- సర్కిల్ -19 కార్యాలయం పక్కనే నిర్లక్ష్యపు ఆనవాళ్లు
- ప్రజాధనం వృథాపై సమాధానం చెప్పేదెవరు.?
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

ప్రజావాయిస్||రాజేంద్రనగర్: పచ్చదనం పెంచాల్సిన హరితహారం కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. ఏటా లక్షల రూపాయలతో చేపట్టే హరితహారం పై నిర్లక్ష్యపు నీడ కమ్ముకుంది.రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్-19 కార్యాలయం పక్కనే నాటాల్సిన మొక్కలను పడేయడంతో అవి ఎండిపోయి పూర్తిగా నిరుపయోగంగా మారాయి. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ఉన్న యంత్రాంగమే వాటిని పట్టించుకోకపోవడం అధికారుల పర్యవేక్షణ తీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.ఒకవైపు పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు అంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం,క్షేత్రస్థాయిలో మొక్కల సంరక్షణపై మాత్రం పర్యవేక్షణ కరువైందా.? నాటాల్సిన మొక్కలను కార్యాలయం పక్కనే పడేయాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది.? వాటి కొనుగోలు,సరఫరా కోసం ఖర్చు చేసిన నిధుల మాటేమిటి.? లక్షల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరేనా.? అన్న ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. ప్రజా ధనం వృధాచేయడంలో సర్కిల్ అధికారులకు పెట్టింది పేరు అని ప్రజలు చెప్పకనే చెబుతున్నారు.కార్యాలయం పక్కనే మొక్కలు ఎండిపోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం మరింత విస్మయానికి గురిచేస్తోంది.మొక్కల కొనుగోలు నుంచి పంపిణీ, నాటడం,సంరక్షణ వరకు జరిగిన ఖర్చులపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందంటున్నారు.మొక్కలు నాటకుండా వృథా చేస్తే హరితహారం లక్ష్యం ఎలా నెరవేరుతుంది.? పచ్చదనం పేరుతో ప్రజాధనం ఖర్చు చేసి,చివరకు మొక్కలను ఎండిపోవడానికి వదిలేయడమేనా అధికారుల బాధ్యత.? ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.







రాజకీయ కక్షతో దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

- బీఆర్ఎస్ అభిమాని ఇంటిపై దాడి
- బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది
- పుట్ట మధూకర్

ప్రజా వాయిస్ మంథని రాజకీయ కక్షతో దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇలాంటి ఘటనలను సహించేది లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరించారు. మంథని పట్టణంలో బీఆర్ఎస్ అభిమాని నల్లవెల్లి సదయ్య (అక్కెపల్లి సది) ఇంటిపై జరిగిన దాడి ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. బుధవారం మంథని పట్టణంలోని ఏఎల్ఆర్ ఏసీ ఫంక్షన్ హాల్ సమీపంలో నివాసం ఉంటున్న సదయ్య ఇంటిపై దాడి జరిగిన నేపథ్యంలో పుట్ట మధూకర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇంటిలోకి బలవంతంగా ప్రవేశించి బండరాళ్లతో అద్దాలు ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించిన వివరాలను బాధిత కుటుంబాన్ని అడిగి తెలుసుకున్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేక దాడులకు పాల్పడుతున్నారు

ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. రాజకీయంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాజకీయ కక్షతో దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు తావు లేదని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాజకీయ విభేదాలను దాడుల రూపంలో చూపించడం సరికాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.



అంతర్గాం అభివృద్ధిపై బీఆర్ఎస్ సమరశంఖం

- పెండింగ్ పనులు పూర్తి చేయాలని భారీ నిరసన దీక్ష.
- ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆగదు
- కోరుకంటి చందర్

ప్రజా వాయిస్ అంతర్గాం మండలంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ నిరసన దీక్ష నిర్వహించారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దీక్షను ప్రారంభించి ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అంతర్గాం మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపట్టామని చందర్ గుర్తుచేశారు. అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండుమూడేళ్లుగా మండలంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు.

కీలక అభివృద్ధి పనులు ఎక్కడ?

మంచిర్యాల నుంచి అంతర్గాం వరకు గోదావరి వంతెన నిర్మాణం, పెద్దంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఖుర్జీ భూముల పట్టాల పంపిణీ, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు వంటి కీలక పనులు పెండింగ్‌లో ఉన్నాయని చందర్ పేర్కొన్నారు. గతంలో మంజూరు చేయించిన ఈ పనులు ప్రారంభం కాకపోవడంతో మండలం అభివృద్ధిలో వెనుకబడుతోందని విమర్శించారు.

హామీలు అమలు చేయాలి

అంతర్గాం నుంచి మంచిర్యాలకు వంతెన నిర్మాణం చేపట్టాలని, పెద్దంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలని, ఖుర్జీ భూముల పట్టాలను రైతులకు అందజేయాలని, ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం అభివృద్ధిని విస్మరిస్తే చూస్తూ ఊరుకోబోమని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన దీక్షలో నడిపెల్లి మురళీధర్ రావు, మూల విజయ రెడ్డి, కౌశిక హరి, కొంకటి లక్ష్మీనారాయణ, హరీష్ రెడ్డి, మేకల సమ్మయ్య యాదవ్, మారుతీమాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నోటీసులిచ్చినా నో రెస్పాన్స్.!

- యథేచ్ఛగా అక్రమ నిర్మాణం
- 600 మత్స్యకార కుటుంబాల పొట్టకొడుతున్న ఆక్రమణ నిర్మాణం
- అధికారుల ఉదాసీనతపై మత్స్యకారుల ఆగ్రహం
- అక్రమ కట్టడాన్ని కూల్చేయాలి.. లేదంటే ఆందోళన తప్పదు
- మత్స్యశాఖ చైర్మన్ శీలం నాగేంద్రబాబు హెచ్చరిక



ప్రజా వాయిస్, అనంతగిరి: చెరువు ఆక్రమణ.. అధికారు ల నోటీసులు.. అయినా ఆగని అక్రమ నిర్మాణం కోదాడ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో సాగుతున్న అక్రమ భవన నిర్మాణంపై మత్స్యకారులు మండిపడుతున్నారు. 600 మత్స్యకార కుటుంబాల జీవనాధారమైన చెరువును కబ్జా చేస్తుంటే అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని పెద్ద చెరువు మత్స్య శాఖ చైర్మన్ శీలం నాగేంద్రబాబు ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి, చెరువును పరిరక్షించాలని డిమాండ్ చేశారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఓ వ్యక్తి అక్రమంగా భవన నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు స్వయంగా వచ్చి నోటీసులు జారీ చేయడంతోపాటు నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించినా, పనులు మాత్రం యథేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. అధికారుల ఆదేశాలనే బేఖాతర్ చేస్తూ నిర్మాణం సాగించడం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయో తేల్చాలని డిమాండ్ చేశారు.

నోటీసులకే పరిమితమా.?

చెరువు ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికారులు నోటీసులు జారీ చేయడం తప్ప, కఠిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని నాగేంద్రబాబు అన్నారు. అధికారులే ప్రేక్షక పాత్ర వహిస్తే 600 మత్స్యకార కుటుంబాల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద చెరువుపై ఆధారపడి వందలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, అక్రమ నిర్మాణాల వల్ల చెరువు నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతింటే వారి జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు.

కూల్చేయాలి.. లేదంటే ఉద్యమమే

జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి పెద్ద చెరువును పరిరక్షించాలని నాగేంద్రబాబు కోరారు. నోటీసులిచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాన్ని తొలగించకపోతే మత్స్యకార సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



జీపీఎస్ వలలో హంతకుడు.!

- జోగిని సుధాకర్ స్వామి హత్య కేసులో కీలక మలుపు
- హత్య చేసి బంగారం, వెండి, నగదుతో పరారీ
- మధ్యప్రదేశ్ కు హరియర్ కారులో వెళ్తుండగా పట్టివేత
- జీపీఎస్ , వాహన నంబర్ తో నిందితుడి ఆచూకీ
- 1.4 కిలోల బంగారం, 3 కిలోల వెండి, రూ.9 లక్షలు స్వాధీనం

ప్రజా వాయిస్,చౌటుప్పల్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో సంచలనం సృష్టించిన జోగిని సుధాకర్ స్వామి హత్య, దోపిడీ కేసులో నిందితుడు పోలీసులకు చిక్కాడు. హత్య అనంతరం బంగారు ఆభరణాలు, వెండి, నగదు, హరియర్ కారుతో మధ్యప్రదేశ్‌కు పారిపోతుండగా నిర్మల్ జిల్లా పోలీసులు సోన్ టోల్‌ప్లాజా వద్ద పట్టుకున్నారు. జీపీఎస్, వాహన నంబర్ ఆధారంగా నిందితుడి కదలికలను గుర్తించిన పోలీసులు కారును తనిఖీ చేయగా 1.4 కిలోల బంగారం, 3 కిలోల వెండి, రూ.9 లక్షల నగదు లభించాయి. కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని, సొత్తును చౌటుప్పల్ పోలీసులకు అప్పగించారు. ఈ వివరాలను యాదాద్రి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ వెల్లడించారు.

తవ్వకాల నిర్లక్ష్యం.. తాగునీటికి లీకేజీ.!

- అభివృద్ధి పనుల ధాటికి మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం
- కోదాడ 16వ వార్డులో గంటపాటు రోడ్లపై పారిన శుద్ధి జలం
- యూజీడీ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు కరువు
- డ్రిల్లింగ్ యంత్రాల దెబ్బకు భూగర్భ పైప్ లైన్ కు నష్టం
- అధికారుల పర్యవేక్షణ లోపంపై స్థానికుల ఆగ్రహం
- నీటి వృథాతోపాటు ప్రజాధనానికీ నష్టం

ప్రజా వాయిస్,కోదాడ ఒకవైపు నీటి పొదుపుపై ప్రభుత్వ సూచనలు, మరోవైపు క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం ప్రజల దాహార్తిని తీర్చాల్సిన మిషన్ భగీరథ నీరు రోడ్లపాలైంది. కోదాడ మున్సిపాలిటీ 16వ వార్డు నయానగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనుల సందర్భంగా తాగునీటి పైప్‌లైన్ ధ్వంసమైంది. దీంతో సోమవారం ఉదయం సరఫరా చేసిన శుద్ధి జలం సుమారు గంటపాటు వీధుల్లో ప్రవహించి డ్రైనేజీ గుంతల్లోకి చేరింది. అభివృద్ధి పనులు చేపట్టే ముందు కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడమే ఈ పరిస్థితికి కారణమని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

పైప్ లైన్ల గుర్తింపు ఏదీ.?

నయానగర్‌లో యూజీడీ పనుల కోసం జేసీబీలు, డ్రిల్లింగ్ యంత్రాలతో సిమెంట్ రోడ్లను తవ్వుతున్నారు. ఈ క్రమంలో భూగర్భంలో ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ దెబ్బతిన్నట్లు స్థానికులు చెబుతున్నారు. తవ్వకాలకు ముందు భూగర్భ పైప్‌లైన్ల వివరాలు తెలుసుకోవడం, వాటికి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవడం అవసరం. కానీ ఈ పనుల్లో ముందస్తు పరిశీలన, జాగ్రత్తలు కొరవడ్డాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం ఉదయం 8 గంటలకు నీటి సరఫరా ప్రారంభం కాగానే పగిలిన పైప్‌లైన్ నుంచి నీరు బయటకు ఉబికి రోడ్లపైకి చేరింది.

శాఖల మధ్య సమన్వయ లోపం

మున్సిపాలిటీలో ఒకవైపు యూజీడీ పనులు.. మరోవైపు తాగునీటి సరఫరా వ్యవస్థ నిర్వహణ జరుగుతున్నా సంబంధిత శాఖల మధ్య సమన్వయం లోపించిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు ప్రారంభించే ముందు ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. కాంట్రాక్టర్లకు తగిన సూచనలు ఇవ్వాలి. పనులు జరుగుతున్నంతసేపు పర్యవేక్షించాలి. ఇవేవీ సక్రమంగా జరగకపోవడంతో ప్రజలకు అందాల్సిన నీరు వృథా అయిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతుల భారం ఎవరిది.?

పైప్‌లైన్ నిర్మాణానికి వెచ్చించిన ప్రజాధనం ఒకవైపు.. వృథా అయిన శుద్ధి జలం మరోవైపు.. తిరిగి మరమ్మతులకు చేయాల్సిన ఖర్చు ఇంకోవైపు. ఇలా అధికారుల పర్యవేక్షణ లోపం ప్రజాధనంపై అదనపు భారంగా మారుతోందని స్థానికులు విమర్శిస్తున్నారు. నీటి కొరతపై ప్రజలు ఆందోళన చెందుతున్న వేళ తాగునీటిని ఇలా వృథా చేయడంపై మండిపడుతున్నారు.

బాధ్యులపై చర్యలేవీ.?

పైప్‌లైన్ ధ్వంసానికి కారణాలను అధికారులు పరిశీలించాలని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. యూజీడీ పనులను నిరంతరం పర్యవేక్షించాలని, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అభివృద్ధి పనుల పేరుతో ప్రజలకు అందాల్సిన తాగునీరు వృథా కాకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేస్తున్నారు.





దీపావళి కానుక పేరుతో సైబర్ వల.!

- నకిలీ వాట్సాప్ లింకులతో ఖాతాలు ఖాళీ చేసే కుట్ర
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ జి. వెంకట్



ప్రజా వాయిస్/మోమిన్‌పేట్:ప్రధానమంత్రి పేరుతో రూ.8 వేల దీపావళి కానుక అందిస్తామంటూ సైబర్ నేరగాళ్లు కొత్త మోసానికి తెరలేపుతున్నారని మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. వెంకట్ హెచ్చరించారు. వాట్సాప్ ద్వారా వచ్చే నకిలీ సందేశాలు, గుర్తుతెలియని లింకులను నమ్మి క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.కానుక పేరుతో వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని సూచించారు. ఉచిత నగదు, ప్రభుత్వ పథకాల పేరుతో వచ్చే ఆకర్షణీయమైన సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల అప్రమత్తతే సైబర్ నేరగాళ్లకు చెక్ పెట్టే ప్రధాన ఆయుధమని సీఐ స్పష్టం చేశారు.



జైపూర్ రోడ్డుపై మృత్యుగుంత.!

- పెద్దవాగు వద్ద అదుపుతప్పి బోల్తాపడిన ట్యాంకర్
- తృటిలో తప్పిన పెను ప్రమాదం.. ఊపిరిపీల్చుకున్న స్థానికులు
- గుంత పూడ్చలేరా..? ప్రాణాలు పోతేనే స్పందిస్తారా.?
- వాహనదారుల ప్రాణాలతో చెలగాటం
- ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

జైపూర్, ప్రజావాయిస్:రోడ్డుపై గుంత కనిపించలేదా.. అధికారుల నిర్లక్ష్యం కనిపించడం లేదా..జైపూర్ మండలం రసూల్‌పల్లి గ్రామ శివారులోని పెద్దవాగు వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంత పెను ప్రమాదానికి కారణమైంది. గుంతను తప్పించబోయిన ట్యాంకర్ అదుపుతప్పి రోడ్డుపై బోల్తాపడింది. అదృష్టవశాత్తూ డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడటంతో ప్రాణనష్టం తప్పింది.

మృత్యుకుహరంగా మారిన గుంత

రసూల్‌పల్లి.జైపూర్ ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంత రోజురోజుకూ పెద్దదవుతున్నా సంబంధిత అధికారుల్లో చలనం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో గుంత కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు సైతం అదుపుతప్పే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా.?

ట్యాంకర్‌లో ఇంధనం లేదా రసాయనాలు ఉండి ఉంటే పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక ట్యాంకర్ బోల్తాపడితే కానీ అధికారులకు కళ్లు తెరుచుకోవా, ప్రాణాలు పోయాకే స్పందిస్తారా, అంటూ వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు తక్షణమే స్పందించి ప్రమాదకర గుంతను పూడ్చడంతో పాటు రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

నేలకొండపల్లిలో అభాసుపాలవుతున్న ప్రజావాణి!

- ప్రజావాణిలో ప్రజా సమస్యలు ఏమో?
- అధికారులకు 'పొగాకు రహిత' ప్రవచనాలు!
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అవగాహన సదస్సులు?
- అసలు బాధ్యతలు విస్మరిస్తున్న యంత్రాంగంపై సర్వత్రా విమర్శలు!

ప్రజా వాయిస్ ఖమ్మం: ప్రజల కష్టాలు చెప్పుకోవడానికి, వారి సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే సమ్మకంతో ఏర్పాటు చేసిన ప్రజావాణి వేదిక క్రమక్రమంగా తన అసలు లక్ష్యాన్ని కోల్పోతోంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేటాయించిన ఈ అత్యున్నత అధికారిక వేదికను కొందరు అధికారులు కాలక్షేప కార్యక్రమాలకు, ప్రచారాలు చెప్పే వేదికగా మార్చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.నేలకొండపల్లి మండలంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమం ఇందుకు నిదర్శనంగా నిలిచింది. మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో ప్రజల నుంచి భూ సమస్యలు, పింఛన్లు, ఉపాధి హామీ లేదా ఇతర ప్రభుత్వ సేవల ఇబ్బందులకు సంబంధించిన అర్జీలు స్వీకరించి పరిష్కరించాల్సిందిపోయి.. ఏకంగా అధికారులకు పొగాకు రహిత సమాజ నిర్మాణంపై అవగాహన శిబిరం నిర్వహించడం గమనార్హం.బోదులబండ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిగరెట్లు, బీడీలు, గుట్కాల వల్ల కలిగే అనారోగ్యాల గురించి సుదీర్ఘ ప్రసంగాలు చేశారని. ఆరోగ్య రక్షణ కోసం ప్రతిజ్ఞలు కూడా చేయించారు. పొగాకు నియంత్రణ మంచిదే అయినప్పటికీ, దానికోసం ప్రత్యేకంగా పాఠశాలలు, కళాశాలలు, లేదా ప్రత్యేక ఆరోగ్య వేదికలు ఉన్నాయి. అధికారులకు అవగాహన కార్యక్రమాలు ఏమిటని స్థానికులు అనుకుంటున్నారు.అధికారుల సమయపాలన పాటించకపోవడం, వచ్చినా చరవాణిలో సతమతమవుతున్నఅధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజావాణి కార్యక్రమం అసలు ఉద్దేశం నీరుగారిపోతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్జీలు లేకపోయినా పంటనష్టం, ఎల్ నినో ప్రభావం, భూగర్భ జలాలు, సాగు తాగు నీరు వంటి మండల కేంద్రంలో జరుగుతున్న పరిణామాలు పక్కన పెట్టి అధికారులకు పొగాకు అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించడం ప్రజావాణిని అభాసుపాలు చేయడమే అవుతుందని మేధావులు, ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజావాణి పవిత్రతను కాపాడి, కేవలం ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



అమ్మ ఒడికి చేరేదెప్పుడు.. కన్నబిడ్డ కోసం తల్లి ఆర్తనాదం.!

- ఐదు రోజుల పసికందును దత్తత తీసుకుని పెంచుకుంటే
- తల్లిదండ్రులకు దూరం చేసిన అధికారులు
- 'అమ్మా.. నన్ను తీసుకెళ్లమ్మా.. విడిచిపెట్టి వెళ్లకమ్మా' అంటూ బాలుడి కన్నీటి వేడుకోలు
- బిడ్డను తల్లిదండ్రులకు అప్పగించాలన్న హైకోర్టు ఆదేశాలకూ దక్కని అమలు
- కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు
- ప్రజావాణిలో కలెక్టర్ ఎదుట తల్లి కన్నీటి వేడుకోలు



ప్రజా వాయిస్,జగిత్యాల: ఐదు రోజుల వయసులో దత్తత తీసుకుని అల్లారుముద్దుగా పెంచుకుంటున్న పసికందును శిశు సంరక్షణ కేంద్రానికి తరలించడంతో తల్లిదండ్రులు న్యాయం కోసం పోరాడుతున్నారు. బాలుడిని తీసుకెళ్లే సమయంలో 'అమ్మా.. నన్ను తీసుకెళ్లమ్మా.. విడిచిపెట్టి వెళ్లకమ్మా' అంటూ వేడుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వ్యవహారంలో అక్టోబర్ 16న బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించాలని హైకోర్టు ఆదేశించినా అమలు కాలేదని వారు ఆరోపిస్తున్నారు. అక్టోబర్ 28న ఉత్తర్వుల ప్రతిని సీడబ్ల్యూసీ అధికారులకు అందజేసినా బిడ్డను అప్పగించకపోవడంతో 29న కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం జగిత్యాల కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. శిశు సంరక్షణ కేంద్రంలో బిడ్డ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, హైకోర్టు ఉత్తర్వులు అమలు చేసి తమ బిడ్డను వెంటనే అప్పగించాలని తల్లి కన్నీరు మున్నీరుగా వేడుకుంది.

ఫుట్‌పాత్ మాల్ జాగీరా.?!

- వినాయక చౌరస్తాలో శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ తీరుపై విమర్శలు
- పాదచారుల దారికి అడ్డంగా బోర్డు.. రోడ్డుపైనే బైక్ ల పార్కింగ్
- చిరు వ్యాపారులపై కొరడా.. పెద్ద మాల్ పై అధికారుల ఉదాసీనత
- ట్రాన్స్ ఫార్మర్ భద్రత గాలికి.. ప్రమాదం జరిగితే బాధ్యులెవరు.?
- నిబంధనలు చిన్నవారికేనా, పెద్ద సంస్థలకు మినహాయింపులా?

ప్రజా వాయిస్ / యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:ఫుట్‌పాత్ పాదచారుల కోసం..రోడ్డు వాహనాల రాకపోకల కోసం. కానీ యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణంలోని వినాయక చౌరస్తా సమీపంలో శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ వ్యవహారం ఇందుకు భిన్నంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాదచారులు నడవాల్సిన ఫుట్‌పాత్‌పై మాల్ బోర్డు ఏర్పాటు చేయడం, పార్కింగ్‌కు సరైన స్థలం లేక రోడ్డుపైనే బైక్‌లు నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.

ఫుట్ పాత్ ఆక్రమణ.. అధికారుల ప్రేక్షకపాత్ర.!

ప్రజలు నడవాల్సిన ఫుట్‌పాత్‌పై బోర్డు ఏర్పాటు చేయడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రద్దీగా ఉండే ప్రధాన కూడలిలో పార్కింగ్ సదుపాయం లేక వాహనాలను రోడ్డుపైనే నిలిపివేస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

చిరు వ్యాపారులపై చర్యలు.. పెద్ద మాల్ పై మౌనమెందుకు.?

రోడ్డుపక్కన పండ్లు, కూరగాయలు విక్రయించే చిరు వ్యాపారులపై వెంటనే చర్యలు తీసుకునే మున్సిపల్ సిబ్బంది.. పెద్ద వాణిజ్య సంస్థల విషయంలో మాత్రం ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు నిలదీస్తున్నారు. నిబంధనలు చిన్న వ్యాపారులకేనా, పెద్ద సంస్థలకు వర్తించవా, అంటూ ప్రశ్నిస్తున్నారు.

ట్రాన్స్ ఫార్మర్ భద్రతపై ఆందోళన

మాల్ బయట ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తగిన భద్రతా ఏర్పాట్లు ఉన్నాయా? అనే అంశంపైనా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రద్దీగా ఉండే ప్రాంతంలో విద్యుత్ భద్రతపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని చెబుతున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించేనా.?

ఫుట్‌పాత్ వినియోగం, పార్కింగ్, ట్రాఫిక్, విద్యుత్ భద్రత అంశాలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే పరిస్థితులను తొలగించి, నిబంధనలు అందరికీ సమానంగా అమలు చేయాలని కోరుతున్నారు.







తాగునీటి కోసం తల్లడిల్లుతున్న ఎర్రగుంట.!

- రెండు రోజుల్లో ఎర్రకుంట చెరువును నింపాలి
- శివగంగా లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేయాలని గ్రామ ప్రజల డిమాండ్
- స్పందించకుంటే భారీ నిరసన తప్పదని హెచ్చరిక

ప్రజా వాయిస్,చింతలపాలెం: వర్షాభావ పరిస్థితులతో తాగునీటి సమస్య తీవ్రం కావడంతో సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం ఎర్రగుంట గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలతో పాటు పశువులకు కూడా నీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని శివగంగా లిఫ్ట్ ద్వారా ఎర్రకుంట చెరువును రెండు రోజుల్లో నింపి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ రైతులు, ప్రజలు, యువత డిమాండ్ చేశారు.గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడిపై అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. రెండు రోజుల్లో చెరువుకు లిఫ్ట్ నీటిని విడుదల చేసి తాగునీటి ఇబ్బందులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే గ్రామ రైతులు, ప్రజలు, యువత అందరూ కలిసి భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.నీటి కోసం నిరీక్షణ.. అధికారుల స్పందన కోసం ఎదురుచూపులుప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని శివగంగా లిఫ్ట్ ద్వారా ఎర్రకుంట చెరువును నింపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నిరుపయోగంగా “ దుబ్బాక ” మున్సిపల్ మరుగుదొడ్లు..!

- లక్షలు వెచ్చించి మరుగుదొడ్లు నిర్మించారు
- సంతకు వచ్చే మహిళకు తప్పని తిప్పలు
- మొద్దు నిద్రలో మున్సిపల్ శాఖ
- పసుళ్ళపై ఉన్న శ్రద్ధ మరుగుదొడ్లల పై లేదు

ప్రజా వాయిస్/ దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధి లోని స్థానిక రాహుల్ గాంధీ విగ్రహం నుండి చికోడు పోయే ప్రధాన రహదారి అయిన కనకదుర్గ చికెన్ సెంటర్ ప్రక్కన నిర్మించిన మున్సిపల్ మరు గుదొడ్లు నిరుపయోగంగా నిమ్మకు నీరెత్తినట్లు దర్శ నమిస్తున్నాయి. ఈ మరుగుదొడ్లు కొన్ని ఏళ్ల ముందు నిర్మించినవి.. ఇటీవల మున్సిపల్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లకు డబ్బులు వసూలు చేస్తున్న వైనం... ప్రభుత్వ నిధులతో నిర్మించిన మరుగుదొడ్లను నిరుపయో గంగా ఉంచడం ఏమిటని పలువురు అంటున్నారు. అంతేకాకుండా ప్రతి శనివారం దుబ్బాకలో సంత జరుగుతుంది.

ఆ సంత అట్టి పరిధిలో నిర్వహిస్తున్నారు. కానీ మహిళలకు మరుగుదొడ్లు శూన్యమయ్యాయి. అంతే కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. దుబ్బాక మున్సిపల్ పరిధిలో తై బజార్ వసూలు చేస్తున్న, వారికి కూడా మహిళ వచ్చే వ్యాపారులకు ఏర్పాటు చేయడం పట్ల నిర్లక్ష్యం వహి స్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి నిరుపయోగంగా ఉన్న మున్సిపల్ మరుగుదొడ్లను వినియోగంలోకి తేవాలని ప్రజలు, మహిళా వ్యాపారులు కోరుతున్నారు.

పటాన్చెరు పారిశుధ్యంలో నవశకం

- ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవతో 12 కోట్ల రూపాయలతో 10 స్వీపింగ్ మిషన్లు, 10 టిప్పర్లు
- సిఎస్ఆర్ నిధులతో కొనుగోలు
- ప్రతి వార్డు పరిశుభ్రతకు చిరునామాగా నిలవాలి
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- ప్రతి డివిజన్ కి స్వీపింగ్ మిషన్, టిప్పర్, జెసిబి
- పటాన్చెరు మైత్రి మైదానం వేదికగా వాహనాల ప్రారంభం
- పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా పారిశుద్ధ సిబ్బందిని పెంచాలి
- ప్రభుత్వానికి ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన



పటాన్ చెరువు ప్రజావాయిస్ అనునిత్యం. అనుక్షణం పటాన్చెరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పారిశుద్ధ్య నిర్వహణను పటిష్టం చేయడంలో భాగంగా సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. సైబరాబాద్ మున్సిపల్ పరిధిలోని పటాన్చెరు, అమీన్పూర్ సర్కిళ్ల పరిధిలో పెరుగుతున్న జనాభాకు, కాలనీలకు అనుగుణంగా పారిశుధ్య అవసరాల కోసం తోషిబా పరిశ్రమ సహకారంతో 12 కోట్ల రూపాయలతో పారిశుద్ధ్య వాహనాలు కొనుగోలు చేసి అందించారు. సోమవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధి లోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యే జిఎంఆర్, తోషిబా పరిశ్రమ హెచ్ఆర్ డైరెక్టర్ మారు మోటో చేతుల మీదుగా తొలి విడతలో కొనుగోలు చేసిన 5 టిప్పర్లు, 5 స్వీపింగ్ మెషిన్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014 నుండి 2023 వరకు పటాన్చెరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మూలంగా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందడంతో పాటు వందల సంఖ్యలో నూతన కాలనీలు ఏర్పడ్డా యని తెలిపారు. ఇందుకు అనుగుణంగా సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పటాన్చెరు, అమీన్పూర్ సర్కిల్స్ పరిధిలో గల తొమ్మిది డివిజన్లలో గల ప్రజలకు పారిశుద్ధ్య అంశంలో మెరుగైన సేవలు అందించడంలో భాగంగా నూతన వాహనాల కొనుగోలుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పటాన్చెరు పరిధిలోని తోషిబా పరిశ్రమ అందించిన 12 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో 10 స్వీపింగ్ మెషీన్లు, పది టిప్పర్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక టెక్నాలజీ వీటిలో పొందుపరచడం జరిగిందని పేర్కొన్నారు. మొదటి విడతలో కొనుగోలు చేసిన వాటిలో అమీన్పూర్ సర్కిల్ కు 3 స్వీపింగ్ మిషన్లు, మూడు టిప్పర్లు, పటాన్చెరు సర్కిల్ కు 2 స్వీపింగ్ మిషన్లు, 2 టిప్పర్లు అందించడం జరిగిందని తెలిపారు. బిహెచ్ఎల్ చౌరస్తా నుండి ఇస్నాపూర్ చౌరస్తా వరకు గల జాతీయ రహదారి పరిశుభ్రత కోసం ప్రత్యేకంగా మరో స్లీపింగ్ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి కాలనీ పారిశుద్ధ అంశంలో ప్రగతి సాధించాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత ఆవశ్యకమని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వెయ్యకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెత్త వాహనాలకు అందిం చాలని విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య వాహనాలు కొనుగోలు కోసం 12 కోట్ల రూపాయలు అందించిన తోషిబా పరిశ్రమ యాజమా న్యానికి నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుధ్య సిబ్బందిని నియమించండి

9 డివిజన్ల పరిధిలో పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా సరిపడా పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. చనిపోయిన కార్మికుల స్థానంలో నూతన సిబ్బంది నియామకాలు చేపట్టకపోవడం మూలంగా ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ప్రతిరోజు చెట్ల సేకరించకపోవడం మూలంగా ప్రజలు అనారో గ్యాలకు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి డివిజన్ పరిధిలో నూతన పారిశుద్ధ సిబ్బందిని తక్షణమే నియమించాలని కోరారు. పారిశుద్ధ్య వాహనాలతో పాటు జెసిబిలు సైతం అందిస్తు న్నామని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధిలో తమను భాగస్వాములను చేసినందుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తోషిబా పరిశ్రమ ఎండి మారు మోటో తెలిపారు. అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సీఎంసీ పరిధిలోని తొమ్మిది డివిజ న్లలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం సి ఎస్ ఆర్ నిధులతో వాహనాలు కొనుగోలు చేసి Children's ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవ ప్రశంస నీయమని శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ అన్నారు. కార్యక్రమంలో పలువురు జిహెచ్ఎంసి సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

వైయస్ఆర్ నగర్ భూములపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు దుర్మార్గం.!

- పేదల భూములను ప్రైవేట్ ఆస్తులంటారా.?
- 30 ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి న్యాయం చేయాలి
- ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్లు.. మిగిలిన స్థలంలో కార్యాలయాలు నిర్మించాలి
- బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తాం
- బీజేపీ వరంగల్ పశ్చిమ నియోజ కవర్గ ఎమ్మెల్యే కాంటెస్టెడ్ కాండిడేట్ రావు పద్మారెడ్డి



ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి: కాజీపేట పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వైయస్ఆర్ నగర్ కాలనీ (సర్వే నంబర్లు 70, 71)లో సుమారు 30 ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదల భూములను ప్రైవేట్ ఆస్తులుగా పేర్కొంటూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కాంటెస్టెడ్ కాండిడేట్ రావు పద్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. పేదల భూముల విషయంలో ఎమ్మెల్యే ప్రైవేట్ వ్యక్తులకు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.హైదరాబాద్‌లో భూముల కబ్జాలపై మాట్లాడే కాంగ్రెస్ నాయకులు.. ఇక్కడ మాత్రం పేదల భూముల విషయంలో భిన్నంగా వ్యవహరిం చడం ఏమిటని ప్రశ్నించారు. 15 ఏళ్ల పాటు అధికా రంలో ఉన్న టీఆర్ఎస్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆనాడే పేదలకు పట్టాలు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.సీలింగ్ ఎక్సెస్ కింద ప్రభు త్వానికి చెందాల్సిన భూమిలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, మిగిలిన స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని, త్వరలోనే పూర్తి ఆధారాలను మీడియా ద్వారా ప్రజల ముందుంచుతామని స్పష్టం చేశారు.పేదల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీసే పోరాటంలో వెనకడుగు వేసేది లేదని రావు పద్మారెడ్డి హెచ్చరించారు.

రైతుల ప్రాణాలతో విద్యుత్ శాఖ చెలగాటం.!

- ఒకే ట్రాన్స్ ఫార్మర్ .. రెండో ప్రమాదం
- గతంలో ఓ రైతు బలి.. ఇప్పుడు మరో రైతు మృత్యువుతో పోరాటం
- రూ.10 వేలు ఇచ్చినా కదలని అధికారులు
- బొడ్లాడలో ఆగ్రహజ్వాలలు

ప్రజా వాయిస్, దంతాలపల్లి: ఒక రైతు ప్రాణం పోయినా అధికారుల్లో చలనం లేదు.. తాజాగా మరో రైతు విద్యుత్ షాక్‌తో మృత్యువుతో పోరాడుతున్నా స్పందన కరువైంది. మహబూబా బాద్ జిల్లా దంతాలపల్లి మండలం బొడ్లాడలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం రైతుల పాలిట ప్రాణ సంకటంగా మారింది. ఒకే 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో గతంలో రైతు ఎర్రం వీరసో ములు మృతి చెందగా, ఆదివారం ఉదయం అదే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రైతు పొట్టకర్ల మల్లయ్య విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డారు. మూడు నెలలుగా ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 100 కేవీఏకు పెంచాలని కోరుతున్నా పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నెల 11న అప్పు చేసి రూ.10 వేలు చెల్లించినా పనులు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల ప్రాణాలు పోతున్నా అధికారులకు చలనం లేదా? అంటూ నిలదీస్తున్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మరో ప్రమాదం జరగకముందే ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంచి అదనపు లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.





విద్యార్థిని ఆత్మహత్య.. కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి

- శాతవాహన వర్సిటీలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
- మృతురాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి
- కరీంనగర్ సివిల్ ఆస్పత్రిలో ఎంఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజా వాయిస్, కరీంనగర్: శాతవాహన విశ్వవిద్యాలయంలో విద్యార్థిని చంద్రకళ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఎంఎస్ఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ సివిల్ ఆస్పత్రిలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం వెంకట్ స్వామి మాదిగ, ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ మాదిగ మాట్లాడుతూ.. చంద్రకళ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిం చాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.విశ్వవిద్యాలయంలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా వీసీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని, విద్యార్థుల భద్రతకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి బొర్రా భిక్షపతి మాదిగ, జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఉపేంద్ర మాదిగ, జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చెంచల నవీన్ మాదిగ, జిల్లా అధ్యక్షురాలు దండు వరలక్ష్మి మాదిగ, జిల్లా కన్వీనర్ బుద్దుల వాణి, శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షుడు చింతల అశోక్, ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





తెల్లాపూర్‌లో అక్రమ బోర్లపై అధికారుల కొరడా.!

- అర్ధరాత్రి ప్రజల ఆందోళనతో దిగొచ్చిన యంత్రాంగం
- అక్రమ నీటి కేంద్రాల స్వాధీనం
- అనుమతుల్లేకుండా భూగర్భ జలాల తోడకం
- ట్యాంకర్లతో యథేచ్ఛగా తరలింపు
- తేనా ప్రతినిధుల ఫిర్యాదుతో రంగంలోకి హైడ్రా
- అన్ని అక్రమ బోర్లను గుర్తించి సీజ్ చేయాలని నివాసితుల డిమాండ్
- మళ్లీ అక్రమ వ్యాపారం సాగకుండా నిరంతర నిఘా పెట్టాలని విజ్ఞప్తి

పటాన్‌చెరు, ప్రజావాయిస్: భూగర్భ జలాల అక్రమ దందాపై అధికారులు కొరడా ఝళిపించారు. తెల్లాపూర్ పరిధిలో అనుమతులు లేకుండా బోర్లు వేసి భూగర్భ జలాలను తోడుతూ ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్నారన్న ఫిర్యాదులతో సోమవారం అధికా రులు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అక్రమ నీటి వెలికితీతకు వినియోగిస్తున్న బోర్‌వెల్ పాయింట్లను స్వాధీనం చేసుకున్నారు.తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ (తేనా) ప్రతినిధులు అధి కారులకు ఫిర్యాదు చేయడంతో పాటు, స్థానికులు రెండు రోజులుగా అర్ధరాత్రి వరకు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. దీంతో స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి అక్రమ కేంద్రాలపై చర్యలకు దిగారు.అధికారుల స్పందనపై తేనా ప్రతి నిధులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని కేంద్రాలపై చర్యలతో సమస్య పరిష్కారం కాదని, తెల్లాపూర్ పరిధిలోని అన్ని అక్రమ బోర్‌వెల్ పాయింట్లను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నీటి వ్యాపారులకు అడ్డుకట్ట వేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవా లని కోరారు. స్వాధీనం చేసుకున్న కేంద్రాల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.వేలాది కుటుంబాలు నివసిస్తున్న తెల్లాపూర్‌లో భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడేస్తే భవిష్యత్తులో తాగునీటి సంక్షోభం తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాల పరిరక్షణకు అధికారులు సమగ్ర చర్యలు చేపట్టి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. అప్పటివరకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని తేనా స్పష్టం చేసింది.

ప్రభుత్వ దావకానలో ఆయన చెప్పిందే వేదం

- అప్పనంగా ఉద్యోగాన్ని సంపాదించి?
- అధికారులు.సిబ్బందిపై పెత్తనం ప్రతి పనికో రేటు
- ప్రశ్నిస్తే మనుగడ ఉండదు
- ఉన్నతాధికారులను మేనేజ్ చేయడంలో ఆయన దిట్ట?

ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి ప్రభుత్వ దావఖానలో ఆయన ఓ ఉద్యోగి అప్పనంగా ఉద్యోగాన్ని అప్పటి ఉన్నతాధికా రుల అండదండలతో ఉద్యోగాన్ని సంపాదించి నేడు ఆ కార్యాలయ ఉన్నతాధికారుల సిబ్బందికి పెత్తందారుడయ్యాడు. ఉన్నతాధికారులకు ఎవరికి ఏం కావాలో వారిని ఎలా మేనేజ్ చేయాలో ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. దేవుడు వరమిచ్చిన పూజారి కనుకరించలే అన్న చందంగా అప్పనంగా ఉద్యోగం సంపాదించిన ఆ ఉద్యోగి రావాలనిపించినప్పుడే కార్యాలయానికి వస్తాడు. ఎవరన్నా ప్రశ్నిస్తే వారికి మనుగడ ఉండదు వివిధ హోదాల్లో పనిచేసి పదవి విరమణ పొందిన ఉన్నతాధికారి అండ చూసుకొని ప్రభుత్వ దావఖానను శాసిస్తున్నాడు. ప్రతి పనికో రేటు పైసలు ఇయ్యందే పనులు చేయడు అనాది కాలంలోనే సంపన్న జాబితాలో ఆ అధికారి చేరినట్లు పట్టణవాసులు కార్యాలయ సిబ్బంది బహిర్గతంగా ఒకరితో ఒకరు ముచ్చడించు కోవడం చర్చనీయాంశంగా మారింది. అవినీతి రహిత సమాజ స్థాపన కోసం అహర్నిశలు పనిచేస్తున్న ప్రభుత్వం . స్థానిక శాస నసభ్యులు. జిల్లా కలెక్టర్ అవినీతి నిరోధక శాఖ అధికారులు. ప్రభుత్వ దవాఖాన పై దృష్టి పెడితే మరెన్నో అక్రమాలు బట్టబయ లైతాయని పట్టణవాసులు ప్రభుత్వ దావఖన సిబ్బంది వేడుకుం టున్నారు.



ప్రభుత్వ దావకానలో ఉద్యోగి చెప్పిందే వేదం..

ప్రభుత్వ దావకానలో ఉద్యోగి చెప్పిందే వేదం అప్పనంగా ఉద్యోగాన్ని సంపాదించి. అధికారులను సిబ్బందిని. గుప్పెట్లో పెట్టుకోవడం వారి కావాల్సింది ఏర్పాటు చేసి పెత్తనం చేయడం కొన్ని సంవత్సరాలుగా పదిపాటిగా కొనసాగుతుంది .

ప్రతి పనికో రేటు.. ప్రశ్నిస్తే మన గడ ఉండదు..

ఆ ఉద్యోగికి ప్రభుత్వ నిబంధనలు అక్కరలేదు కావాల్సినపుడు రావడం వెళ్లిపోవడం రోజుకు కారు ప్రశ్నించిన వారిని బెదిరిం చడం చోట మోట నాయకులు ఉద్యోగి చేతిలో ఉన్నారని పలువు రిని వేధించడం కొన్ని సంవత్సరాలుగా పరిపాటిగా కొనసాగు తోంది.

సమాచార హక్కు చట్టం అతనికి పనిచేయదు

ప్రభుత్వ ఉద్యోగిగా ఎప్పుడు చేరారు. ఏ పాఠశాలలో కాలేజీల్లో విద్యాభ్యాసం చేశారు. ఎంత చదువుకున్నారు ఏ సంవత్సరంలో ఉద్యోగంలో చేరారు. ఏ ప్రాతిపదిక మీద ఉద్యోగం వచ్చింది. సమాచార హక్కు చట్టం ద్వారా అడిగితే కోరిన సమాచారం ఇవ్వకుండా సంబంధిత అధికారులను మేనేజ్ చేసిన ఘనుడు.? ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆ ఉద్యోగికి ఉద్యోగం ఎలా వచ్చింది ఏ ప్రాతిపదిక మీద ఉద్యోగంలో చేరాడు ప్రజలకు తెలియజేయాలని కోరుతున్న పరకాల పట్టణవాసులు.

ఇల్లు లేని పేదలకు.. ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ.?



- ఆశల పథకంలో నిరాశే మిగిలింది
- అర్హులైన పేదలకు అందని సాయం
- పాత గూడు కూల్చుకుని అద్దె ఇళ్లలో తలదాచుకుంటున్న బాధితులు
- సర్వే తప్పిదాలతో అర్హులకు అన్యాయం
- అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
- మట్టి గోడల మధ్య మృత్యుభయం
- వర్షం వస్తే బిక్కుబిక్కుమంటున్న కుటుంబం

ప్రజా వాయిస్, చిలుకూరు: సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆశలుగానే మిగులుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల వ్యాప్తంగా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ తొలి విడత జాబితాలో చోటు దక్కక పలువురు పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇల్లు వస్తుందన్న ఆశతో పాత ఇళ్లను కూల్చుకున్న కొందరు ప్రస్తుతం అద్దె ఇళ్లలో తలదాచుకుంటున్నారు. సర్వేలో తప్పిదాలు, పరిమిత కోటా కారణంగా నిజమైన అర్హులకు ఇళ్లు దక్కడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.

అర్హులెవరో.. అనర్హులెవరో.?

అద్దె ఇళ్లను, తాత్కాలిక రేకుల షెడ్లను సొంత ఇళ్లుగా నమోదు చేయడంతో అసలైన నిరుపేదలు అర్హుల జాబితాలో చోటు కోల్పోయారని బాధితులు చెబుతున్నారు. జాబితాలో పేర్లు లేక ఎంపీడీవో కార్యాలయాలు, ప్రజావాణి చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు.

సమగ్ర సర్వే చేపట్టాలి

తమలాంటి నిరుపేద కుటుంబాలకు ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బాధితులు కోరుతున్నారు. అధికారులు మరోసారి సమగ్ర సర్వే నిర్వహించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నిజమైన అర్హులను గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అర్హత ఉన్నప్పటికీ జాబితాలో చోటు దక్కని వారికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

మట్టి ఇల్లే దిక్కు.. కూలుతుందేమోనని భయం.!

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం దూదియా తండాకు చెందిన గుగులోతు విజయ, భర్త బాబి కుటుంబం దీనస్థితి ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. వీరి మట్టి ఇల్లు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షం పడితే పైకప్పు నుంచి నీళ్లు కారుతుండగా, గోడలు కూలిపోతాయేమోన న్న భయంతో చిన్నపిల్లలతో రాత్రంతా జాగారం చేయాల్సి వస్తోందని విజయ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గుగులోతు విజయ
బాధితురాలు

పంటలపై పందుల దాడి.. రైతుల ప్రాణాలకు ముప్పు.!



- పంటలు కాపాడుకునేందుకు పొలాలకు వెళ్తే ప్రాణాలకే ప్రమాదం..
- రైతుల్లో నెలకొన్న భయాందోళన
- అటవీ సరిహద్దు గ్రామాలకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు.?
- బోడపల్లి గ్రామంలో ఘటన
- అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం

ప్రజా వాయిస్, కాగజ్‌నగర్, కొమురం భీం ఆసిఫాబాద్: అడవి పందుల బెదదతో రైతుల బతుకులు బిక్కుబిక్కుమంటున్నాయి. పంటలను కాపాడుకునేందుకు పొలాలకు వెళ్తున్న రైతులకు ప్రాణసంకటంగా మారుతున్నాయి. కాగజ్‌నగర్ మండలం బోడపెల్లి గ్రామంలో ఆదివారం రైతు గాండ్ల పోషన్నపై అడవి పందులు దాడి చేయడంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. పంటల కోసం పొలాలకు వెళ్లాలంటేనే రైతులు వణికిపోతున్నారు.

పంటలపై గుంపులుగా దాడి..

గత మూడు నెలలుగా బోడపెల్లి, పరిసర గ్రామాల్లో అడవి పందుల సంచారం పెరిగింది. సాయంత్రం ఆరు గంటలు దాటితే 20 నుంచి 30 పందులు గుంపులుగా వచ్చి వరి, మొక్కజొన్న పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఒక్క రాత్రిలోనే ఎకరాల పంట నేలమట్టమవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రంతా టార్చ్‌లైట్లు, డప్పులతో కాపలా కాస్తున్నా పందుల బెదద తగ్గడం లేదు.

ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం.!

అడవి పందుల సమస్యపై అటవీ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. వచ్చి పరిశీలించి వెళ్లడం మినహా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడుతున్నారు. సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరితే నిధుల కొరత సాకుగా చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రైతు సంఘాల డిమాండ్..

పంట పొలాల చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అడవి పందులను నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రైతులకు డప్పులు, బాణాసంచా వంటి రక్షణ సామగ్రి అందించాలని, పంట నష్టపోయిన వారికి ఎకరానికి రూ.25 వేల పరిహారం చెల్లించాలని కోరుతున్నాయి.

మరో రైతుకు ఈ పరిస్థితి రావొద్దు..

పోషన్నపై జరిగిన దాడితో ఆయన కుటుంబ సభ్యులు ఆందోళనలో ఉన్నారు. మరో రైతుకు ఇలాంటి పరిస్థితి ఎదురుకాకుండా ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించాలని బాధిత కుటుంబం వేడుకుంటోంది. ప్రస్తుతం రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లేందుకు జంకుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు గుంపులుగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అడవిని ఆనుకుని ఉన్న గ్రామాల్లో అడవి పందుల బెదదకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.





హుజూర్‌నగర్‌లో పోలీసుల 'ఆపరేషన్ రోప్'

- పాదచారుల భద్రతే లక్ష్యంగా ప్రధాన రహదారిపై ఆక్రమణల తొలగింపు
- రంగంలోకి దిగిన ఎస్సైలు చలికంటి నరేష్, హనుమాన్ నాయక్

ప్రజా వాయిస్ , హుజూర్‌నగర్, నవంబర్ 2 హుజూర్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణ, పాదచారుల భద్రతే లక్ష్యంగా పోలీసులు 'ఆపరేషన్ రోప్' కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో రహదారులను ఆక్రమించిన ప్రాంతాలను గుర్తించి ఆక్రమణలను తొలగించారు. ఎస్సైలు చలికంటి నరేష్, హనుమాన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఈ చర్యలు చేపట్టారు.

రహదారులపై ఆక్రమణలతో ఇబ్బందులు...

పట్టణంలోని ప్రధాన రహదారులపై ఆక్రమణల కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రహదారులపై స్థలం ఆక్రమించడంతో ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఈ సమస్యలకు అడ్డుకట్ట వేసి రహదారులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో పోలీసులు 'ఆపరేషన్ రోప్' చేపట్టారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు...

ప్రధాన రహదారిపై ఆక్రమణలను తొలగించడం ద్వారా వాహనాల రాకపోకలు సజావుగా సాగడంతో పాటు పాదచారులు సురక్షితంగా వెళ్లేందుకు అవకాశం కలుగుతుంది. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పోలీసుల చర్యలు స్పష్టం చేస్తున్నాయి.

ప్రజలు సహకరించాలి...

పట్టణంలోని రహదారులను ఆక్రమించకుండా వాహనాల రాకపోకలకు ఆటంకాలు కలిగించకుండా వ్యాపారులు, ప్రజలు సహకరించాల్సిన అవసరం ఉందని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రహదారులను అందరికీ అందుబాటులో ఉంచినప్పుడే పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎస్సైలు చలికంటి నరేష్, హనుమాన్ నాయక్ లు తెలిపారు

కల్లు తాగితే చెప్పు దెబ్బలు.!

- ధర పెంచితే రూ.5 వేల జరిమానా
- దండుపల్లిలో గ్రామస్తుల సంచలన హెచ్చరిక
- రూ.15 నుంచి రూ.20కు పెంచడంపై ఆగ్రహం
- దుకాణం ఎదుట ఫ్లెక్సీ ఏర్పాటు
- తాగితే ఐదు చెప్పు దెబ్బలంటూ వార్నింగ్

ప్రజా వాయిస్, మెదక్: కల్లు ధర పెంచితే ఖబడ్దార్.. తాగితే చెప్పు దెబ్బలు తప్పవు అంతేకాదు.. రూ.5 వేల జరిమానా కూడా చెల్లించాల్సిందేనంటూ మెదక్ జిల్లా దండుపల్లి గ్రామస్తులు సంచలన హెచ్చరిక జారీ చేశారు. కల్లు ధరల పెంపుపై గ్రామస్తుల ఆగ్రహం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామంలోని కల్లు దుకాణంలో గతంలో కల్లు సీసా ధర రూ.15 ఉండేది. ఇటీవల దుకాణ నిర్వాహకులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ధరను రూ.20కి పెంచి విక్రయాలు చేపట్టినట్లు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను సంప్రదించకుండా ఇష్టానుసారంగా ధరలు పెంచడంపై నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పెంచిన ధరకు కల్లు తాగవద్దంటూ దుకాణం ఎదుట హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.



ఐదు చెప్పు దెబ్బలు.. రూ.5 వేల ఫైన్.!

'దండుపల్లి కల్లు దుకాణంలో కల్లు ఎవరు తాగకూడదు. తాగినట్లయితే ఐదు చెప్పు దెబ్బలతో పాటు రూ.5 వేల జరిమానా విధించడం జరుగుతుంది' అంటూ ఫ్లెక్సీలో స్పష్టంగా హెచ్చరించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. కల్లు ధరల పెంపుపై గ్రామస్తులు తీసుకున్న ఈ నిర్ణయం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. గతంలో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం బొల్లారం గ్రామంలోనూ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.



నీళ్ల కోసం నడిరోడ్డుపై అన్నదాతల ఆగ్రహం

- ఎస్ ఎల్ బీసీ జలాల కోసం రైతుల రణం చెరువులు నింపాల్సిందే
- డీ-22 ద్వారా తక్షణమే నీరు విడుదల చేయాలి నల్గొండ
- దేవరకొండ రహదారిపై రైతుల మహాధర్నా

ప్రజా వాయిస్ : గుర్రంపోడు మండలం నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం లో పంట చేతికొచ్చే సమయంలో నీరు లేక పొలాలు బీడు వారుతుంటే మేం చూస్తూ ఊరుకోం మాకు నీరిస్తారా లేక మా ప్రాణాలు తీసుకుంటారా అంటూ నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో రైతాంగం ఒక్కసారిగా భగ్గుమంది. ఎస్ఎల్‌బీసీ కెనాల్ నుంచి నీటి విడుదల కోరుతూ పందలాది మంది అన్నదాతలు రోడ్డుపైకి వచ్చి చేపట్టిన ఆందోళనతో మండల కేంద్రం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.చెరువులు ఖాళీ గుండెల్లో గుబులుఎస్ఎల్‌బీసీ కాలువ పరిధిలోని D-22 డిస్ట్రిబ్యూటరీ ద్వారా తమ ప్రాంతంలోని చెరువులకు తక్షణమే నీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా ముక్కామల, నడికుడ, బొల్లారం, అములూరు, చెపూరు, మోసంగి గ్రామాల చెరువులు పూర్తిగా అడుగంటిపోవడంతో ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కళ్ల ముందే పంటలు ఎండిపోతుంటే తట్టుకోలేక, సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చి మండల కేంద్రంలో బైఠాయించారు. దీంతో మండల కేంద్రంలో భారీగా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడిందిపాల కుల నిర్లక్ష్యంపై 'అన్నదాతల' ఆగ్రహంధర్నాలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ చెరువుల్లో నీరు చేరితేనే మా పంటలకు, మా కుటుంబాలకు భరోసా ఉంటుంది. SLBC కాలువలో నీరున్నా, మా D-22 ద్వారా చెరువులను నింపడంలో అధికారులు, పాలకులు ఘోరంగా విఫలమయ్యారు అంటూ నిప్పులు చెరిగారు.

నీటి సమస్యను అధికారులు ఇప్పటికైనా వెలుగులోకి తెచ్చి, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని రైతులు హెచ్చరించారు.రోడ్డుపై రైతుల బైఠాయింపుతో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, ఇరిగేషన్ అధికారులు అక్కడికి చేరుకుని రైతులతో సంప్రదింపులు జరిపారు రైతులు ఇరిగేషన్ అధికారికి వినతి పత్రం అందించారు

పెద్దూర్‌పల్లిలో పౌల్ట్రీ ఫామ్ దుర్వాసన బీభత్సం

- ఆరేళ్లుగా ప్రజల ఆవేదన.. అధికారుల నిర్లక్ష్యానికి అంతులేదా..?
- బిక్కుబిక్కుమంటూ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు
- కుళ్ళిన కోళ్లను తింటున్న కుక్కలకు వెర్రెక్కుతుందంటున్న ప్రజలు
- దుర్వాసనకు జాగలున్న ఇండ్లు కట్టుకోలేకపోతున్నాం
- జిల్లా కలెక్టర్, పొల్యూషన్ బోర్డ్ అధికారులు తనిఖీలు చేసి పౌల్ట్రీ ని ఎత్తేయాలి
- పెద్దూర్ పల్లి ప్రజల ప్రధాన డిమాండ్..



ప్రజా వాయిస్ ,మానకొండూర్(నవంబర్ 02): కరీంనగర్ జిల్లా పెద్దూర్‌పల్లి గ్రామంలో ఫౌల్ట్రీ ఫామ్ నుంచి వెలువడుతున్న భరించలేని దుర్వాసనతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని, దుర్వాసనతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ 2021 నుంచి 2026 వరకు పలుమార్లు సంబంధిత అధికారులకు దరఖాస్తులు ఇచ్చినా సమస్యకు పరిష్కారం చూపకపోవడంపై అంతర్యమేంటని,మా ఫిర్యాదులు అధికారుల కార్యాలయాలకే పరిమితమయ్యాయా? లేక మా సమస్యలపై స్పందించే బాధ్యతను అధికారులు మరిచిపోయారా? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇన్ని సంవత్సరాలుగా గోడు వెళ్లబోసుకుంటున్నా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలకు వెళ్లే మా పిల్లలను కుళ్ళిన కోళ్లను తింటున్న కుక్కలు వెర్రెక్కి కరిచెందుకు వస్తున్నాయని దాంతో మేమే పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లి జాగ్రత్తగా తీసుకోచుకుంటున్నామని తెలిపారు. నూతన గ్రామ పంచాయతీలో ఎలాంటి అనుమతులు లేకుండానే యజమానులు పౌల్ట్రీ ఫామ్ ని కొనసాగిస్తున్నప్పటికి ఎందుకు అధికారుల కళ్ళకు కనిపిస్తలేవా..? ఇప్పటికైనా అధికారులు యజమానులపై చర్యలు తీసుకుని ఇళ్ల మధ్య నుండి పౌల్ట్రీ ఫామ్ తీసేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల ఆరోగ్యం కంటే ఫౌల్ట్రీ ఫామ్ నిర్వహణే ముఖ్యమా..?

జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలి. ఫౌల్ట్రీ ఫామ్ నుంచి వెలువడుతున్న దుర్వాసనపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలు ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పెద్దూర్‌పల్లి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు

చిన్నారుల భద్రత, ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత

సుల్తానాబాద్ బాలసదన్‌లో శిశుగృహ ప్రారంభించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజా వాయిస్ సుల్తానాబాద్

సంరక్షణ, రక్షణ అవసరమైన చిన్నారుల భద్రత, ఆరోగ్యం, సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శిశుగృహలో పిల్లలకు మెరుగైన వసతులు, నాణ్యమైన పోషకాహారం, వైద్య సదుపాయాలు, ప్రేమపూర్వక సంరక్షణ అందించాలని సూచించారు. సోమవారం సుల్తానాబాద్‌లోని బాలసదన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిశుగృహను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం కేంద్రంలో చిన్నారులకు కల్పించిన వసతులను పరిశీలించి, సంరక్షణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు సురక్షిత ఆశ్రయం

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల సంరక్షణకు నోచుకోని, అనాథలు, వదిలివేయబడిన, ఇతర కారణాలతో సంరక్షణ అవసరమైన జననం నుంచి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు శిశుగృహ ద్వారా సురక్షితమైన ఆశ్రయం కల్పించనున్నట్లు తెలిపారు. చిన్నారులకు పోషకాహారం, వైద్య సదుపాయాలు, ఆరోగ్య పరిరక్షణతో పాటు వయస్సుకు తగిన అభివృద్ధి అవకాశాలు కల్పించాలని సూచించారు. పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో మెరుగైన వసతులు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు.

చట్టబద్ధ దత్తత ద్వారా కుటుంబ వాతావరణం

శిశుగృహలో సంరక్షణ పొందుతున్న అర్హులైన చిన్నారులకు చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా కుటుంబ వాతావరణం కల్పించడం కూడా కేంద్రం లక్ష్యమని అధికారులు తెలిపారు. చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ రమేష్, సీడీపీఓ అనిత, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి జితేందర్, బాలసదన్ సిబ్బంది పాల్గొన్నారు.



పట్టభద్రుల ఓటర్ల నమోదును వేగవంతం చేయాలి

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు సమష్టి కృషి చేయాలి:ఏలూరి వెంకటేశ్వరరావు

ప్రజావాయిస్ మోతె, నవంబర్ 02:-

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఏలూరి వెంకటేశ్వరరావు సూచించారు. సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి కోఆర్డినేటర్లు పట్టభద్రులను నేరుగా కలిసి ఓటు నమోదు ప్రాధాన్యతను వివరించాలని కోరారు. నిరుద్యోగ యువత సమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. అర్హులైన పట్టభద్రులు ఈ నెల 6వ తేదీలోపు ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, నూకల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి కాంపాటి వెంకన్న, సర్పంచ్ మూడ్ నగేష్, సైదులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా పాదయాత్రకు బీరంగూడ డివిజన్ నుంచి తరలిన బిజెపి శ్రేణులు

ఈర్ల రాజు ఆధ్వర్యంలో సుమారు 200 మందితో హైదరాబాద్‌కు బయలుదేరిన బీజేపీ శ్రేణులు

పటాన్ చెరువు ప్రజావాయిస్

హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో పాల్గొనేందుకు పటాన్చెరు నియోజకవర్గం, అమీన్పూర్ మండలం, బీరంగూడ డివిజన్ నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బీరంగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు ఆధ్వర్యంలో సుమారు 200 మందితో కూడిన బృందం హైదరాబాద్‌కు బయలుదేరింది.

మహా పాదయాత్రలో మహిళా సోదరీమణుల భారీ భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బీజేపీ జెండాలు చేతబట్టి, పార్టీ నినాదాలతో ఉత్సాహంగా మహా



పాదయాత్రకు బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు తమ సంఘీభావాన్ని చాటుకున్నారు. ప్రజా సమస్యలపై పోరాటంలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఈ కార్యక్రమం

ఈర్ల రాజు మాట్లాడుత

ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొనాలి. బీరంగూడ డివిజన్ నుంచి సుమారు 200 మందితో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మహా పాదయాత్రకు బయలుదేరడం ఎంతో సంతోషంగా ఉంది. ముఖ్యంగా మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం మన పోరాటానికి మరింత బలాన్ని ఇస్తోంది.ప్రజల గొంతుకగా నిలవడం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడడం భారతీయ జనతా పార్టీ కార్యకర్తల బాధ్యత. ప్రజల మద్దతు, కార్యకర్తల ఐక్యతే మన బలం. ప్రజాహితం కోసం చేపట్టే ప్రతి కార్యక్రమంలో బీరంగూడ డివిజన్ బీజేపీ శ్రేణులు ముందుంటాయి అని ఈర్ల రాజు ముదిరాజ్ పేర్కొన్నారు.

ఐక్యతకు నిదర్శనంగా బీరంగూడ డివిజన్ శ్రేణులు

బీరంగూడ డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు, మహిళలు కలిసికట్టుగా మహా పాదయాత్రకు తరలివెళ్లడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు, మహిళా సోదరీమణులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే సంకల్పంతో హైదరాబాద్‌కు బయలుదేరారు.

తిరుమలలో ఘనంగా శ్రీ హత్తిరాం బాలాజీ 497వ ఆరాధన ఉత్సవాలు

ప్రజా వాయిస్/ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో :



నవంబర్ 5, 6 తేదీల్లో వేడుకలు – బంజారా సమాజం ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి ధరావత్ చంద్ర భాను నాయక్ అన్నారు.బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ హత్తిరాం బాలాజీ 497వ ఆరాధన ఉత్సవాలను నవంబర్ 5, 6 తేదీల్లో తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని శ్రీ హత్తిరాం బాలాజీ మఠంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.శ్రీ శ్రీ శ్రీ హత్తిరాం బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు ధరావత్ చంద్ర భాను నాయక్ మాట్లాడుతూ, బంజారా సమాజానికి ఆరాధ్య దైవమైన శ్రీ హత్తిరాం బాలాజీ ఉత్సవాలు మన ఆధ్యాత్మిక సంప్రదాయాలకు, సంస్కృతి పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు.ఈ పవిత్ర వేడుకల్లో అధికారులు, బంజారా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువతతో పాటు బంజారా సమాజానికి చెందిన ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



హైదరాబాద్ తరలి వెళ్ళిన భాజాపా శ్రేణులు

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పాదయాత్ర సంఘీభావం.. పాదయాత్రకు సంఘీభావంగా బయలుదేరిన బిజెపి నాయకులు..

ప్రజా వాయిస్ జహీరాబాద్:

హైదరాబాద్ లో కేంద్ర మంత్రి నిర్వహించిన మహా పాదయాత్రలో పాల్గొనేందుకు నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ ఆధ్వర్యంలో సుమారు 100 మందికి పైగా శ్రేణులు హైదరాబాద్ కు బయలుదేరి మహా పాదయాత్రలో శ్రేణులు భారీగా భాగస్వాములు అయి, బీజేపీ జెండాలు చేతబట్టి, కండువాలు వేసుకుని పార్టీ నినాదాలతో ఉత్సాహంగా మహా పాదయాత్రకు బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ సంఘీభావాన్ని చాటుకున్నారు..

విద్యార్థులకు సేవా సమితి చేయూత

ఎం.పి.యు.పి.ఎస్. పాఠశాలలో 71 స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ

ప్రజా వాయిస్ జైపూర్:



విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు వారి దైనందిన అవసరాలకు తోడ్పడాలనే సంకల్పంతో గోవిందాపతి శ్రీవారి స్వామి సేవా సమితి (మంచిర్యాల) ఆధ్వర్యంలో సోమవారం ఎం.పి.యు.పి.ఎస్. పాఠశాలలో విద్యార్థులకు 71 స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు.మిట్టపల్లి గ్రామానికి చెందిన బొల్లంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపయోగపడేలా స్టీల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చేటప్పుడు తమ వెంట నీటిని తీసుకెళ్లే అలవాటు చేసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి ఉపయోగపడే వస్తువులను అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల చిన్ననాటి నుంచే అవగాహన కల్పించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులకు ఉపయోగకరమైన వస్తువులను అందించి సేవా కార్యక్రమం చేపట్టిన గోవిందాపతి శ్రీవారి స్వామి సేవా సమితి ప్రతినిధులకు, బొల్లంపల్లి శ్రీనివాస్‌కు పాఠశాల వర్గాలు కృతజ్ఞతలు తెలిపారు.



ఆంగన్‌వాడీ పోస్టుల సర్టిఫికేట్ల పరిశీలనకు దరఖాస్తుదారులు హాజరుకావాలి: సిడిపిఓ

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కార్యకర్త, ఆయా పోస్టుల అభ్యర్థులకు ఒరిజినల్ ధ్రువీకరణల తనిఖీ

నిర్ణయించిన తేదీల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పరిశీలన నిర్వహణ

బోథ్ కార్యాలయంలో విద్యార్హత, కుల, నివాస ప్రమాణ పత్రాలతో హాజరుకావాలని సీడీపీఓ ఆదేశం..

ప్రజా వాయిస్, / బోథ్ నియోజకవర్గం

బోథ్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్న ఆంగన్‌వాడీ కార్యకర్త (ఊఔ), ఆయా (ఊఔన) పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్ల పరిశీలనకు హాజరుకావాలని శిశు అభివృద్ధి పథక అధికారి (జణ్ఖూ) ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హత, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు మరియు ఇతర సంబంధిత సర్టిఫికేట్లతో నిర్ణయించిన తేదీలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు బోథ్ ఐసీడీఎస్ కార్యాలయానికి హాజరుకావాలని సూచించారు.మండలాల వారీగా పరిశీలన వివరాలు: నవంబర్ 3న బోథ్, సోనాల మండలాల అభ్యర్థులకు, నవంబర్ 4న ఇచ్చోడ, బజార్‌హత్నూర్ మండలాల అభ్యర్థులకు, నవంబర్ 5న నేరడిగొండ, సిరికొండ మండలాల అభ్యర్థులకు సర్టిఫికేట్ల పరిశీలన నిర్వహించనున్నట్లు వివరించారు. అభ్యర్థులందరూ నిర్దేశిత సమయానికి ఒరిజినల్ పత్రాలతో హాజరై తనిఖీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.

దస్రు నాయక్ సేవలు మరువలేనివి

రాయికుంట తండా ఆవాస గ్రామం రాందాస్ తండాలో స్వర్గీయ భూక్య దస్రు విగ్రహావిష్కరణ

కాంగ్రెస్ నేతల నివాళులు

ప్రజా వాయిస్, మోతె, నవంబర్ 02 :-



ఇటీవల మరణించిన స్వర్గీయ భూక్య దస్రు నాయక్ సేవలు మరువలేనివని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. సోమవారం మోతె మండలం రాయి కుంట తండా (రాందాస్ తండా)లో ఏర్పాటు చేసిన భూక్య దస్రు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దస్రు నాయక్ సేవలను స్మరించుకుంటూ నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ భూక్య ఉప్పయ్య, ఉపసర్పంచ్ భూక్య నరేష్, వార్డు సభ్యులు భూక్య హుస్సేన్, రాములు, శంకర్, కాంగ్రెస్ నాయకులు మేకల గురు కృష్ణ, మిక్కిలినేని రాము, ధరావత్ నాగు, హలవత్ లచ్చు, రవి, భూక్య మధు, టింకు బాబు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

న్యాయ విద్యార్థిని చంద్రకళ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

సమగ్ర విచారణ జరపాలి

ప్రజా వాయిస్ - మంచిర్యాల:

శాతవాహన విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన న్యాయ విద్యార్థిని చంద్రకళ ఆకస్మిక మృతి పట్ల ప్రజా జాగృతి సమితి రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ రాజలింగు మోతె తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న యువ న్యాయ విద్యార్థిని అర్ధాంతరంగా మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. చంద్రకళ మృతికి గల అసలు కారణాలు ఇప్పటివరకు స్పష్టంగా తెలియనందున, పోలీసులు అన్ని కోణాల్లో నిష్పక్షపాతంగా, సమగ్రంగా దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. విద్యార్థులపై చదువుకు సంబంధించిన ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు, మానసిక ఆందోళనలు వంటి అంశాలపై విద్యాసంస్థలు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన సమయంలో కౌన్సెలింగ్, మానసిక ధైర్యం, తగిన సహకారం అందించే వ్యవస్థలను ప్రతి విద్యాసంస్థలో బలోపేతం చేయాలని సూచించారు.చంద్రకళ కుటుంబ సభ్యులకు ప్రజా జాగృతి సమితి తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణ అధ్యక్షులు ఆడెపు సురేందర్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో చంద్రకళ మృతికి సంతాపం తెలియజేస్తూ, మౌనం పాటించి నివాళులర్పించారు.కార్యక్రమం లో సమితి ప్రతినిధులు వేల్పుల వెంకటస్వామి, సోనవేన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో వంచనకు గురైతే మౌనంగా ఉండొద్దు!

- నాయకత్వాన్ని ప్రశ్నించడం కార్యకర్తల ప్రజాస్వామ్య హక్కు
- శాంతియుత నిరసనలతో అసంతృప్తిని వ్యక్తం చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర లీగల్ సెల్ ప్రతినిధి,న్యాయవాది రాజశేఖర్ ఆవుటి



ప్రజావాయిస్/వికారాబాద్:
రాజకీయ పార్టీల్లో నాయకులు, కార్యకర్తలు నిర్లక్ష్యానికి, వంచనకు, అణచివేతకు గురైనప్పుడు మౌనంగా ఉండాల్సిన అవసరం లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర లీగల్ సెల్ ప్రతినిధి, న్యాయవాది రాజశేఖర్ ఆవుటి పేర్కొన్నారు.సోమవారం ఆయన ప్రజావాయిస్ దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ.. పార్టీ సమావేశాల్లో తమ గళం వినిపించడం, అధిష్టానానికి లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించడం, సామూహిక తీర్మానాలు చేయడం వంటి మార్గాలను అనుసరించవచ్చన్నారు. అవసరమైతే నల్లబ్యాడ్జీలతో నిరసనలు, మౌనదీక్షలు, శాంతియుత ఆందోళనలు చేపట్టవచ్చని సూచించారు. పార్టీ అంతర్గతంగా న్యాయం జరగని పక్షంలో ప్రజాక్షేత్రంలో తమ అభిప్రాయాలను వెల్లడించడం, ప్రత్యామ్నాయ రాజకీయ వేదికలను ఎంచుకోవడం కూడా ప్రజాస్వామ్యం కల్పించిన అవకాశాలేనన్నారు. ప్రశ్నించడం తిరుగుబాటు కాదు.. అది ప్రజాస్వామ్య హక్కు అని స్పష్టం చేశారు.



పట్టభద్రుల ఓటుతో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులను విస్మరించిన ప్రభుత్వం..
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యం
కోదాడలో పట్టభద్రుల ఓటరు నమోదు సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

ప్రజా వాయిస్,కోదాడ:
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు పట్టభద్రుల ఓటుతో గుణపాఠం చెప్పాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఖమ్మం,నల్గొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కోదాడలో నిర్వహించిన ఓటరు నమోదు అవగాహన, సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ శ్రేణుల కృషితో పట్టభద్రుల ఓటర్ల నమోదు 5 లక్షలు దాటిందని, కోదాడలోనూ 17 వేల వరకు ఓట్లు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ విస్మరించిందని, ఉద్యోగ భద్రత, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ నోటిఫికేషన్ల విషయంలో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రైతులకు కరెంట్, సాగునీరు, యూరియా కష్టాలు తప్పడం లేదన్నారు.మిగిలిన కొద్ది రోజుల్లో విద్యావంతులు, మేధావులు ఫారం-18 నింపి ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, ఎన్నికల పరిశీలకుడు తిప్పన విజయసింహారెడ్డి పాల్గొన్నారు.



స్వచ్ఛంద సేవతో మెరిసిన వివేకానంద ప్రాంగణం!

- పరిశుభ్రతకు పార్టీలకతీతంగా నాయకుల చేయూత
- యోగా సభ్యులు, వాకర్స్‌తో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమం

ప్రజావాయిస్ / వికారాబాద్:
వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ సమీపంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహ ప్రాంగణం చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా మారడాన్ని గమనించిన పలువురు నాయకులు, యోగా సభ్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. పార్క్ ఆవరణలోని చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సదానంద రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ చిగుళ్లపల్లి రమేష్, యోగా సభ్యులు అనంతయ్య, నారాయణ రాథోడ్, నాయకులు విజయ నాయక్, మహిపాల్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, మండల బీజేపీ అధ్యక్షుడు శివరాజ్, అమరేందర్ రెడ్డి, నర్సింలు, భీమ్లా నాయక్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సదానంద రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా ముందుకొచ్చి పారిశుద్ధ్య కార్యక్రమానికి సహకరించిన యోగా సభ్యులు, వాకర్స్, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రదేశాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, ఇలాంటి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

శ్రీ అనంత రామ అక్రమాలపై ప్రజావాణి'లో కలెక్టర్ కు ఫిర్యాదు!

నిబంధనల ఉల్లంఘనల పై క్షేత్రస్థాయి విచారణ జరపాలని గొల్లపల్లి రైతులు, సామాజిక కార్యకర్తల విన్నపం
సర్వే నంబర్ 10/ూ, 10/జ లలో నిర్మించిన మిల్లు అవకతవకలపై నివేదిక సమర్పణ
ప్రభుత్వ 'నక్షా దారి' ఆక్రమణ.. దేవరుప్పుల ఎమ్మార్వో ఆఫీస్ ఉదాసీనత పై ఆగ్రహం! ప్రభుత్వ ఆస్తి ధ్వంసం..
మిషన్ భగీరథ పైప్ లైన్ ను ఇష్టారాజ్యంగా మూసివేసిన వైనం
ఇంకుడు గుంతల ముసుగులో కెమికల్స్.. కలుషితమై మురుగు కూపంగా మారిన గొల్లపల్లి చెరువు!
ఆధారాలతో సహా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అర్జీ.. తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్!



ప్రజా వాయిస్ /దేవరుప్పుల/జనగామ,
జనగామ జిల్లా దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన 'శ్రీ అనంత రామ రైస్ ఇండస్ట్రీస్' అక్రమ కట్టడాలు, పర్యావరణ విధ్వంసం పై సోమవారం (2/11/2026) జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన 'ప్రజావాణి' గ్రీవెన్స్ సదస్సులో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు సామాజిక కార్యకర్తలు, బాధితులైన రైతులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మిల్లు యాజమాన్యం స్థానిక అధికారులను మేనేజ్ చేస్తూ అడ్డగోలు అవకతవకలకు పాల్పడుతోందని, దీనిపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి న్యాయం చేయాలని వారు కలెక్టర్‌ను వేడుకున్నారు.

నక్షా దారి మాయం.. ఎమ్మార్వో ఆఫీస్ చర్యలు శూన్యం!
గొల్లపల్లి విలేజ్ పరిధిలోని సర్వే నంబర్లు 10/ూ/2, 10/1/A/2, 10/C మరియు 10/A లలో నిర్మించిన ఈ రైస్ మిల్లు ద్వారా పబ్లిక్ రికార్డుల్లోని 'నక్షా దారి'ని సైతం లెక్కచేయకుండా ఆక్రమించి మిల్లు గోడలు నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై గతంలో సామాజిక కార్యకర్తలు బూర్గు ప్రవీణ్, స్థానిక దేవరుప్పుల ఎమ్మార్వో కార్యాలయంలో పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని, యాజమాన్యం తప్పు చేసిందని తెలిసి కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వదిలేశారని కలెక్టర్‌కు వివరించారు.

ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం.. భగీరథ పైప్‌లైన్ మూసివేత!
మిల్లు యాజమాన్యం తమ స్వార్థం కోసం ఏకంగా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడానికి కూడా వెనుకాడలేదని రైతులు మండిపడ్డారు. గతంలో ఈ రైస్ మిల్లు ముందు భాగం నుండి వెళ్లే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ 'మిషన్ భగీరథ' త్రాగునీటి పైప్‌లైన్‌ను కూడా అడ్డగోలుగా, చట్టవిరుద్ధంగా తొలగించి మూసివేశారని, ఇంత జరుగుతున్నా అప్పటి అధికారులు కళ్లు మూసుకున్నారని ధ్వజమెత్తారు.



చెరువు కల్తీమయం పర్యావరణానికి తీవ్ర ముప్పు!
రైస్ మిల్లు నుండి వస్తున్న అత్యంత ప్రమాదకరమైన రసాయన వ్యర్థాలు చుట్టుపక్కల ఉన్న పంట పొలాలకు శాపంగా మారాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పైకి ఇంకుడు గుంతల ద్వారా వ్యర్థాలను భూమిలోకి పంపుతున్నట్లు యాజమాన్యం కలరింగ్ ఇస్తున్నప్పటికీ, అంతర్గతంగా ఆ కెమికల్ నీరు పక్కనే ఉన్న పంట పొలాల్లోకి, గొల్లపల్లి చెరువులోకి చేరుతోందని తెలిపారు. దీనివల్ల చెరువు నీరు పూర్తిగా కల్తీమయంగా మారి పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, పశువులు ఆ నీటిని తాగి రోగాల బారిన పడుతున్నాయని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు గతంలో చెప్పినా లాభం లేకుండా పోయిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించాలి!
స్థానిక రెవెన్యూ యంత్రాంగం మరియు కాలుష్య నివారణ బోర్డు అధికారుల తీరుపై నమ్మకం కోల్పోయిన గొల్లపల్లి గ్రామ రైతులు, సామాజిక కార్యకర్తలు సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ కు అన్ని అక్రమ ఆధారాలతో కూడిన అర్జీని సమర్పించారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపించి, నిబంధనలు ఉల్లంఘించిన మిల్లు యాజమాన్యంపై మరియు వారికి సహకరించిన స్థానిక అధికారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు బూర్గు ప్రవీణ్, తుప్పతి శ్రీనివాస్, చిర్ర వీరస్వామి, గ్రామ రైతులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

ఒక కోటి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

లక్ష్మీపతి గూడెంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మ కౌన్సిలర్ కుమ్మరి కృష్ణ

జిన్నారం ప్రజావాయిస్
గ్రామాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్లు గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా గణేష్ 17వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి కృష్ణ అన్నారు సోమవారం నాడు జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు పరిధిలోని చౌదరి గూడెం లక్ష్మీపతి గూడెం గ్రామాల్లో సుమారు ఒక కోటి 50 లక్షల రూపాయలతో నగరాభివృద్ధిలో కార్యక్రమంలో భాగంగా యూజీడి పనులకు స్థానిక గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు శంకుస్థాపన సందర్భంగా చైర్మన్ గద్దె సుష్మా గణేష్ మాట్లాడుతూ గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు అనంతరం స్థానిక



కౌన్సిలర్ కుమ్మరి కృష్ణ మాట్లాడుతూ ఒక కోటి 50 లక్షల రూపాయలతో చౌదరి గూడెం లక్ష్మీపతి గూడెం గ్రామాల్లోని యూజీడి అభివృద్ధి పనులు నిర్వహించడం సంతోషకరమన్నారు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో రాబోవు కాలంలో గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోనే ఆదర్శవార్డుగా తీర్చిదిద్దామన్నారు నిధులు మంజూరుకు కృషి చేసిన స్థానిక పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి చైర్మన్ గద్దె సుష్మ గణేష్ లకు నిధులు మంజూరు



చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ స్థానిక కౌన్సిలర్లు సతీష్ అశోక్ కో ఆప్షన్ సభ్యులు రవీందర్ సీనియర్ నాయకులు ఆకుల నవీన్ మద్దూరి వెంకటేష్ గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

చిల్లర కొంటాలతో పత్తి రైతులను దోచుకుంటున్న మధ్య దళారులు

పత్తి ధరల వ్యత్యాసంతో రైతులకు తీవ్ర నష్టం
మార్కెట్లో వే బ్రిడ్జిలు పనిచేయకపోవడం సిగ్గుచేటు
పత్తి క్వింటా 12వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలి
ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్
ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో ఏనుమాముల మార్కెట్ సందర్శన, మార్కెట్ సమస్యలపై వినతి

ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి
గ్రామాల్లో చిల్లర కాంటాలను అరికట్టి, మార్కెట్లో ధరల వ్యత్యాసాన్ని తగ్గించి పత్తి పండించిన రైతులను నష్టపోకుండా చర్యలు చేపట్టాలని అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అలాగే పత్తి క్వింటాకు 12 వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలన్నారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రతినిధి బృందం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సందర్శించి మార్కెట్లో రైతులు తీసుకువచ్చిన పత్తి ధరలు రైతుల ఇబ్బందులు జరుగుతున్న మోసాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా పత్తి పంట విస్తీర్ణం దిగుబడి తగ్గిందని అదే కోవలో రాష్ట్రంలో 49 లక్షల ఎకరాలు పత్తి పంట వేసిన ఎకరానికి నాలుగు ఐదు క్వింటాలకు మించి ఉత్పత్తి రావడంలేదని ఇలాంటి పరిస్థితుల్లో పత్తికి మంచి డిమాండ్ ఏర్పడిందని ఇలాంటి పరిస్థితుల్లో పత్తి ధర పెరగాల్సింది పోయి తగ్గించుకుంటూ వస్తున్నారని అన్యాయమని అన్నారు. మరోవైపు ఆసియాలోనే



అతిపెద్ద రెండో మార్కెట్ ఎనుమాములలో ఈ సీజన్లో ఇతర మార్కెట్లలో పోల్చితే ఒక్కసారి కూడా హై రేట్ పలకకపోవడం దారుణం అన్నారు. జెండా పాట పేరుతో కొద్దిమంది రైతుల పత్తికి జెండా పాట వర్తింపజేసి మిగతా రైతాంగానికి క్వింటాకు ఐదు నుంచి 600 వరకు తగ్గించి కొనుగోలు చేయడం అన్యాయం అన్నారు. మార్కెట్లో 4 వే బ్రిడ్జి కాంటాలు ఉన్న పనిచేయకపోవడం దేనికి సంకేతం అన్నారు. లూజుగా వాహనాల్లో తీసుకువచ్చే పత్తిని మార్కెట్లో ధర నిర్ణయించినప్పటికీ బయట తూకం వేయడం మార్కెట్లో నిర్ణయించడం తగ్గించడం దారుణం. గ్రామాల్లో మధ్య దళారులు పత్తి రైతులను మభ్యపెట్టి మార్కెట్ ధర కన్నా తక్కువకు పత్తిని కొనుగోలు చేస్తూ తూకంలో మోసం చేస్తూ దోచుకుంటున్న మార్కెట్ యంత్రాంగం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా తక్షణమే గ్రామాల్లో చిల్లర కాంటాలను అరికట్టి ధరల వ్యత్యాసాన్ని తొలగించి జెండా పాట రైతులందరికీ వర్తింపజేసి మార్కెట్లో రైతులకు కార్మికులకు నాణ్యమైన ఉచిత భోజనాన్ని అందించి



కనీస మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పత్తికి క్వింటా 12వేల రూపాయల కనీస మద్దతు ధర నిర్ణయించి రైతులను ఆదుకోవాలని కోరారు.అనంతరం సమస్యలతో కూడిన మెమోరాండాన్ని మార్కెట్ చైర్మన్ ఎర్ర ప్రియాంక మరియు మార్కెట్ కార్యదర్శి నిషాని శ్రీనివాస్ లకు ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి జిల్లా కార్యదర్శి కుసుంబ బాబురావు రాష్ట్ర నాయకులు సింగతి సాంబయ్య జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్ ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు వంగల రాగసుధ గడ్డం నాగార్జున ముక్కెర రామస్వామి మాస్ సావిత్రి మాలి ప్రభాకర్ అప్పనపురి నర్సయ్య ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐతం నాగేష్ మహమ్మద్ ఉస్మాన్ మంద భద్రయ్య గోనె రామచంద్రు రైతులు పాల్గొన్నారు.

సిఎంసి ల్యాండ్‌ను కాపాడండి..!

కబ్జా ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి
ప్రజా ప్రయోజనాలకే స్థలాన్ని వినియోగించాలి..
ప్రజావాణిలో వినతిపత్రం సమర్పణ.





ప్రజా వాయిస్, బయ్యారం..

ప్రజల అవసరాలకు ఉపయోగపడాల్సిన సిఎంసి ల్యాండ్ కబ్జా కోరల్లో చిక్కుకుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన విలువైన స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి స్థలాన్ని పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు. ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేసి సిఎంసి ల్యాండ్‌ను ప్రజల ఆస్తిగా గుర్తించి కబ్జా ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని వినతిపత్రం సమర్పించిన వారు పేర్కొన్నారు. సిఎంసి ల్యాండ్ విషయంలో కబ్జాకు గురైనట్లు పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వాస్తవాలను వెలికితీయాలని కోరారు. స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, హద్దులను గుర్తించి, అక్రమ ఆక్రమణలు జరిగినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆస్తిగా భావించాల్సిన ఈ స్థలాన్ని కొందరి స్వప్రయోజనాలకు ఉపయోగించుకునే పరిస్థితి ఏర్పడకుండా చూడాలని వారు కోరారు. ప్రభుత్వ భూములు, ప్రజా ప్రయోజనాల కోసం ఉద్దేశించిన స్థలాలు కాపాడినప్పుడే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. సిఎంసి ల్యాండ్‌ను కబ్జా ఆరోపణల నుంచి విముక్తి కల్పించి, ప్రజలకు



ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని అధికారులను కోరారు.

ప్రజా ప్రయోజనాలే ప్రాధాన్యంగా ముందుకు సాగాలి

సిఎంసి ల్యాండ్‌ను ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పన కోసం వినియోగించాలని, స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత ప్రయోజనాలకు మళ్లించకుండా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, భూమి హక్కులు, రెవెన్యూ రికార్డులు, ప్రస్తుత స్థితిగతులపై స్పష్టత తీసుకురావాలని కోరారు.ప్రజావాణిలో అందజేసిన వినతిపత్రంపై అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టడంతో పాటు సిఎంసి ల్యాండ్ పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆస్తిని ప్రజల కోసమే వినియోగించేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు...

నేడు రేప్ భారీ వర్షాలు, మురాసు తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఈదురుగాలులు, పిడుగుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి
వీపనగండ్ల తహసీల్దార్ ఖాజా మొయినుద్దీన్



ప్రజా వాయిస్ .. వీపనగండ్ల

మురాసు తుపాను ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని వీపనగండ్ల తహసీల్దార్ ఖాజా మొయినుద్దీన్ సూచించారు.భారత వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు నవంబర్ 2వ తేదీ ఉదయం 8.30 గంటల నుంచి నవంబర్ 3వ తేదీ ఉదయం 8.30 గంటల వరకు ఆరెంజ్ అలర్ట్, నవంబర్ 3, 4 తేదీల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు తెలిపారు. తుపాను ప్రభావంతో గంటకు 60 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్‌ల కింద నిలబడరాదని సూచించారు. పిడుగులు పడే సమయంలో బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని కోరారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు, వరద నీరు ప్రవహించే ప్రాంతాలను దాటేందుకు ప్రయత్నించరాదని హెచ్చరించారు. సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని మండల ప్రజలు, రైతులకు తహసీల్దార్ ఖాజా మొయినుద్దీన్ విజ్ఞప్తి చేశారు.

మరణం తర్వాత కూడా మరొకరికి జీవం పోయడమే గొప్ప సేవ...

- **అవయవదానం, దేహదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి**
- **రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన అరవింద్ కళ్యాణ్..**
- **ముత్తే చంద్రమౌళి కుటుంబం ఆదర్శం**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



ప్రజా వాయిస్ రామగిరి

మరణం తర్వాత మట్టిలో కలిసిపోయే మన శరీరంలోని అవయవాలు మరొకరికి ఉపయోగపడాలన్నదే తమ సంకల్పమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని భార్యతో కలిసి సదాశివ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేహదానం చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన సాయి ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ ముత్తే చంద్రమౌళి కుమారుడు అరవింద్ కళ్యాణ్ (అభి) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, కుటుంబ సభ్యులు సదాశివ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేశారు. అరవింద్ కళ్యాణ్ 11వ రోజు కార్యక్రమానికి హాజరైన పుట్ట మధూకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, నేత్రదాన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవదానం, దేహదానం అనేవి మరణం తర్వాత కూడా మరొకరికి జీవితాన్ని ప్రసాదించే మహోన్నత సేవలని పేర్కొన్నారు. వీటిపై సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. కుమారుడి నేత్రాలను దానం చేయాలన్న చంద్రమౌళి కుటుంబం నిర్ణయం ఎంతో గొప్పదని, రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన అరవింద్ కళ్యాణ్ సమాజానికి ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. అవయవదానం గురించి మాట్లాడటం సులభమే అయినప్పటికీ, ఆచరణలో పెట్టేందుకు చాలామంది వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. మూఢనమ్మకాలు, అపోహలు, సామాజిక భయాలను తొలగించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యరంగంలో పరిశోధనలు, వైద్య విద్యార్థుల శిక్షణకు దేహదానం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. మరణం తర్వాత శరీరం మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య విద్యార్థుల అధ్యయనానికి ఉపయోగపడితే ఎంతోమందికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. సదాశివ ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. గతంలో ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఫౌండేషన్ కార్యక్రమాలకు సహకరించామని గుర్తుచేశారు. భవిష్యత్తులోనూ అవయవదానం, దేహదానంపై నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముత్తే చంద్రమౌళి కుటుంబం చూపిన ఆదర్శ మార్గంలో మరింతమంది ముందుకొచ్చి అవయవదానం, దేహదానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని, ఈ చిన్న నిర్ణయం సమాజంలో గొప్ప మార్పునకు నాంది కావాలని పుట్ట మధూకర్ ఆకాంక్షించారు.

ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





ప్రజావాయిస్/మునుగోడు:

మునుగోడు పట్టణంలోని చౌటుప్పల్ రోడ్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మునుగోడు ఆధ్వర్యంలో వానాకాలం(ఖరీఫ్) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తానే స్వయంగా తేమశాతం మిషన్లో ధాన్యాన్ని పోసి పరీక్షించి కాంటా పై దాన్ని బస్తాన్ని పెట్టి ప్రారంభించారు. అనంతరం సంబంధిత అధికారులతో రైతులతో మాట్లాడుతూ,మునుగోడు మండలం వ్యాప్తంగా వరి ఎన్ని ఎకరాలలో వేశారు, ఎంత దిగుబడి వస్తుంది, ఎలినోవా ప్రభావం వల్ల ఏమైనా దిగుబడి తగ్గిందా, పండిన పంటకు ప్రభుత్వం నుండి ఎంత ధర లభిస్తుంది, ప్రైవేట్ మార్కెట్లో ఎంత ధర కు కొనుగోలు చేస్తున్నారు, తదితర విషయాలను అధికారులను, అక్కడున్న రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది కలవకుండా జాగ్రత్తలు తీసుకొని ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.

నిర్మల్‌లో బీజేపీ "మహా పాదయాత్ర"కు సర్వం సిద్ధం: నవంబర్ 3న కేంద్ర మంత్రులు, జాతీయ నేతల రాక.. కాషాయమయమైన పట్టణం!

నిర్మల్ జిల్లా ప్రజా వాయిస్ ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో నవంబర్ 3వ తేదీన నిర్మల్ పట్టణంలో నిర్వహించనున్న "లోక్‌తంత్ర బచావో -- అరాచకత హటావో" (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం – అరాచకత్వాన్ని అంతం చేద్దాం) మహా పాదయాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే లక్ష్యంగా, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ భారీ కార్యక్రమాన్ని తలపెట్టారు.మహా పాదయాత్ర నేపథ్యంలో నిర్మల్ పట్టణం మొత్తం కాషాయ జెండాలు, తోరణాలు, భారీ ఫ్లెక్సీలతో పూర్తిగా కాషాయమయంగా మారింది. ఈ యాత్రకు బీజేపీ జాతీయ నాయకులతో పాటు కేంద్ర మంత్రులు, ముఖ్యంగా బీజేపీ తెలంగాణ ఎన్నికల ఇంచార్జ్ సునీల్ బన్సల్ తదితర అగ్రనేతలు హాజరుకానుండటంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.



భారీగా తరలిరావాలి: ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిలుపు

మహా పాదయాత్ర ఏర్పాట్లను పర్యవేక్షించిన బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ సంస్థల గౌరవం కోసం నిర్వహిస్తున్న ఈ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నిర్మల్ గడ్డపై కాషాయ జెండా రెపరెపలాడేలా, ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, బీజేపీ కార్యకర్తలు మరియు నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ యాత్ర విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాయని, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొందని ఆయన పేర్కొన్నారు.



జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఆల్ఫోర్స్ విద్యార్థుల విజయకేతనం

గట్కాలో రేహాన్ ప్రతిభ..రోప్ స్కిప్పింగ్‌లో పతకాల పంట





నిర్మల్ జిల్లా ప్రజా వాయిస్ ప్రతినిధి

క్రీడారంగంలో ఆల్ఫోర్స్ హైస్కూల్,భైంసా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. జాతీయ స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి పలు పతకాలు, ప్రశంసా పత్రాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మహమ్మద్ రేహాన్ అండర్-17 విభాగంలో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి గట్కా పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఢిల్లీలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు పాల్గొన్న ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నాడు.తాజాగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఖేలో ఇండియా పోటీలకు సైతం ఎంపికయ్యాడు.మరోవైపు ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు జరిగిన ఇండియన్ రోప్ స్కిప్పింగ్ ఫెడరేషన్ నేషనల్ ఫెడరేషన్ కప్ 2026-27 పోటీల్లో ఆల్ఫోర్స్ విద్యార్థులు పతకాలతో సత్తా చాటారు.

విద్యార్థులు సాధించిన పతకాలు:

హర్దిత్య - అండర్-12 డబుల్ అండర్ విభాగంలో కాంస్యం.
రిథుశ్రీ - అండర్-14 డబుల్ అండర్ విభాగంలో కాంస్యం.
రిథుశ్రీ, శ్రీనిధి, అనన్య - అండర్-14 ఫ్రీస్టైల్ టీమ్ విభాగంలో స్వర్ణం.
రీతిక - అండర్-14 ఫ్రీస్టైల్ టీమ్ విభాగంలో రజతం.
అద్విత - అండర్-12 స్పీడ్ స్ప్రింట్, డబుల్ అండర్ విభాగాల్లో రెండు రజత పతకాలు.
విద్యార్థులు సాధించిన విజయాలపై ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అండ్ కాలేజెస్ చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.విజేతలతో పాటు వారికి శిక్షణ అందించిన పీఈటీలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని విద్యార్థులకు ఆకాంక్షించారు.

జైపూర్ మండలంలో ఎల్ నినోపై ముందస్తు అడుగులు

నీటి సంరక్షణ, పశుగ్రాస అభివృద్ధి, గ్రామీణ ఉపాధికి ప్రాధాన్యం

జైపూర్ ప్రజా వాయిస్ :

ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు జైపూర్ మండల స్థాయిలో సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జీఓ ఆర్టీ నంబర్ 579, ఈ నెల 28న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీపతి బాపురావు అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, నీటి లభ్యతలో ఇబ్బందులు, వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణ జీవనోపాధులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందులో భాగంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద అనుమతించదగిన పనులను గుర్తించి పనుల జాబితా సిద్ధం చేయాలని, గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పశు గ్రాస కొరత తలెత్తకుండా నీటి వసతి ఉన్న చెరువులు, ప్రభుత్వ స్థలాలను గుర్తించి సామూహికంగా పశు గ్రాసం సాగు చేయాలని, మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. బోరుబావులున్న రైతులను గుర్తించి వారి పొలాల్లోనూ పశుగ్రాసం పెంపకాన్ని ప్రోత్సహించనున్నారు. పశువులకు తాగునీరు అందించేందుకు కొత్త తొట్టెల నిర్మాణం, ఇప్పటికే ఉన్న తొట్టెల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తాగునీటి సమస్య ఉన్న ఆవాసాలను గుర్తించి గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, నీటి సంరక్షణలో భాగంగా చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ ఛానళ్లు, ఫామ్ పాండ్లు, మ్యాజిక్ సోక్ పిట్లు, బోరుబావుల రీఛార్జ్, రూఫ్‌టాప్ వర్షపు నీటి సేకరణ, చెక్‌డ్యాంల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు. అలాగే పశువులు, మేకలు, గొర్రెల షెడ్ల నిర్మాణం, ఉద్యానవన, పట్టు పరిశ్రమలకు సంబంధించిన జీవనోపాధి పనులు చేపట్టాలని, గ్రామీణ రహదారులు, కల్వర్టులు, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ, మహిళా సంఘాల భవనాల నిర్మాణం, మరమ్మతులపై దృష్టి సారించాలని సమావేశంలో చర్చించారు. వివిధ శాఖల అధికారులు



పరస్పర సమన్వయంతో పనులు చేపట్టాలని, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు నీటి సంరక్షణ, ఎల్‌నినో ప్రభావాలపై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. పనుల పురోగతి, నాణ్యతను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు ప్రతి వారం కమిటీ సమావేశమై సమీక్ష నిర్వహించి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించనున్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వనజారెడ్డి, ఏఈఈ గ్రిడ్ జె. వినయ్‌కుమార్, ఏఈ పంచాయతీరాజ్ బి. రాజ్‌కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎ. వెంకటేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజమల్లయ్య, ఏపీవో బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని బలవన్మరణం పై సమగ్ర విచారణ జరపాలి

వార్డెన్ పర్యవేక్షణ లోపంతోనే ఘటన

ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

ప్రజా వాయిస్, గోదావరిఖని



కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దక్కలి చంద్రకళ బలవన్మరణం పై సమగ్ర విచారణ జరపాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రీతం మాట్లాడుతూ..విద్యార్థిని బలవన్మరణం పై సమగ్ర విచారణ చేసి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా హాస్టల్ వార్డెన్ ,సంబంధిత సిబ్బంది పర్యవేక్షణ లోపం వల్లే ఈ ఘటన జరిగిందని,కండ్లకు కట్టినట్టుగా కనబడుతున్నదని, ఇలాంటివి పునరావృతం కాకుండా వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. బలవన్మరణానికి గల కారణాలను సమగ్ర విచారణ చేసి తెలుసుకొని, కారకులు ఎవరైనా ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు, బాధిత కుటుంబానికి న్యాయం చేసేంతవరకు ఏఐఎస్ఎఫ్ పోరాటం ఆగదని హెచ్చరించారు.

జైపూర్ మండలంలో ఎల్ నినోపై ముందస్తు అడుగులు

నీటి సంరక్షణ, పశుగ్రాస అభివృద్ధి, గ్రామీణ ఉపాధికి ప్రాధాన్యం

జైపూర్ ప్రజా వాయిస్ :



ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు జైపూర్ మండల స్థాయిలో సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జీఓ ఆర్టీ నంబర్ 579, ఈ నెల 28న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీపతి బాపురావు అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, నీటి లభ్యతలో ఇబ్బందులు, వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణ జీవనోపాధులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందులో భాగంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద అనుమతించదగిన పనులను గుర్తించి పనుల జాబితా సిద్ధం చేయాలని, గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పశుగ్రాస కొరత తలెత్తకుండా నీటి వసతి ఉన్న చెరువులు, ప్రభుత్వ స్థలాలను గుర్తించి సామూహికంగా పశుగ్రాసం సాగు చేయాలని, మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. బోరుబావులున్న రైతులను గుర్తించి వారి పొలాల్లోనూ పశుగ్రాసం పెంపకాన్ని ప్రోత్సహించనున్నారు. పశువులకు తాగునీరు అందించేందుకు కొత్త తొట్టెల నిర్మాణం, ఇప్పటికే ఉన్న తొట్టెల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తాగునీటి సమస్య ఉన్న ఆవాసాలను గుర్తించి గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, నీటి సంరక్షణలో భాగంగా చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ ఛానళ్లు, ఫామ్ పాండ్లు, మ్యాజిక్ సోక్ పిట్లు, బోరుబావుల రీఛార్జ్, రూఫ్‌టాప్ వర్షపు నీటి సేకరణ, చెక్‌డ్యాంల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు. అలాగే పశువులు, మేకలు, గొర్రెల షెడ్ల నిర్మాణం, ఉద్యానవన, పట్టు పరిశ్రమలకు సంబంధించిన జీవనోపాధి పనులు చేపట్టాలని, గ్రామీణ రహదారులు, కల్వర్టులు, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ, మహిళా సంఘాల భవనాల నిర్మాణం, మరమ్మతులపై దృష్టి సారించాలని సమావేశంలో చర్చించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనులు చేపట్టాలని, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు నీటి సంరక్షణ, ఎల్‌నినో ప్రభావాలపై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. పనుల పురోగతి, నాణ్యతను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు ప్రతి వారం కమిటీ సమావేశమై సమీక్ష నిర్వహించి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించనున్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వనజారెడ్డి, ఏఈఈ గ్రిడ్ జె. వినయ్‌కుమార్, ఏఈ పంచాయతీరాజ్ బి. రాజ్‌కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎ. వెంకటేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజమల్లయ్య, ఏపీవో బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ అనుమతులకు ఇక ఆన్‌లైన్ బాట.!

- అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకే నూతన విధానం
- ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ మేనేజ్‌మెంట్ పోర్టల్ ప్రారంభం
- దరఖాస్తు చేసుకున్న మూడు నుంచి ఐదు రోజుల్లోనే అనుమతులు
- క్యూఆర్ కోడ్‌తో వాహనాలు, పరిమాణం, తరలింపు ప్రాంతంపై పర్యవేక్షణ

ప్రజా వాయిస్, హనుమకొండ జిల్లా ప్రతినిధి:



గ్రావెల్ (మట్టి) తవ్వకాలకు అనుమతుల ప్రక్రియను సులభతరం చేస్తూ హనుమకొండ జిల్లాలో నూతన సమీకృత గ్రావెల్ నిర్వహణ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఇంటిగ్రేటెడ్ గ్రావెల్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఐజీఎంఎస్) పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా మొబైల్ నంబర్, ఓటీపీతో లాగిన్ అయి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను పరిశీలించి మూడు నుంచి ఐదు రోజుల్లో అనుమతులు మంజూరు చేస్తామని వెల్లడించారు. అనుమతి పొందిన వాహనాల నంబర్లు, గ్రావెల్ పరిమాణం, తరలింపు ప్రాంతం వివరాలతో క్యూఆర్ కోడ్ జారీ చేస్తామని తెలిపారు. ఈ విధానం అక్రమ మైనింగ్‌ను అరికట్టడంతో పాటు ప్రజలకు సులభంగా అనుమతులు పొందే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ పోర్టల్ గ్రావెల్‌కు మాత్రమే వర్తిస్తుందని, ఇసుకకు కాదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్ఓ శ్రీనివాస్, మైనింగ్ శాఖ ఏడీ రామాచారి, డీఆర్డీఓ మేన శ్రీను, సీపీఓ సత్యనారాయణరెడ్డి, జీడబ్ల్యూఎంసీ కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, సి-సెక్షన్ సూపరింటెండెంట్ చల్లా ప్రసాద్, సీజీజీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధాకృష్ణ, ఈడీఎం శ్రీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట మండలం ను కరువు మండలంగా ప్రకటించాలి..

తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన బీజేపీ శ్రేణులు.

వర్ధన్నపేట ప్రజా వాయిస్ వరంగల్:



వర్ధన్నపేట మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని వర్ధన్నపేట తహసీల్దార్ విజయ సాగర్ కి మెమొరండం అందజేసారు బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్.ని.నో ఎఫెక్ట్,వర్షాభావ ప్రభావంతో పంటలకు నీరు అందక రైతులంతా పంటలు నష్టపోయి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదని కష్టకాలంలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలంటే వెంటనే వర్ధన్నపేట మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి రైతులకు మేలు చెయ్యాలని బీజేపీ మండల అధ్యక్షుడు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండేటి సత్యం,నాంపెల్లి యాకయ్య,పెద్దూరి రాజ్ కుమార్,కృష్ణమూర్తి,దేవేందర్ రావు,పంజా వెంకన్న,రాజేందర్ రెడ్డి,గిరి,సుంకరి బాబు,మల్లెపాక అనిల్,తదితరులు పాల్గొన్నారు.

కరువు కోరల్లో గజ్వేల్.. రైతులకు ఎకరాకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలి

- గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి
- ఐదు ప్రాంతాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించాలని డిమాండ్
- వరి, పత్తి పంటలు ఎండిపోయి అప్పుల ఊబిలో అన్నదాతలు
- ఎల్‌నినో ప్రభావం కాదు.. రేవంత్‌రెడ్డి పాలన తెచ్చిన కరువు
- ఆర్డీవోకు వినతిపత్రం.. స్పందించకుంటే రాజీవ్ రహదారి దిగ్బంధం

ప్రజా వాయిస్,సిద్దిపేట



ఒకవైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు సాగునీరు అందక ఎండిపోతున్న పంటలు, అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి అందని దుస్థితి, దీంతో గజ్వేల్ నియోజకవర్గ రైతాంగం కరువు కష్టాల్లో కొట్టుమిట్టాడుతోందని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించి, నష్టపోయిన వరి, పత్తి రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గజ్వేల్ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఎల్‌నినో ప్రభావం, లోటు వర్షపాతం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతోపాటు గజ్వేల్ రూరల్, జగదేవ్‌పూర్, కుకునూరుపల్లి, కొండపాక ప్రాంతాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో సాగు చేసిన వరి, పత్తి పంటలు నీరు లేక ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి అప్పులు తెచ్చి పంటలపై పెట్టుబడులు పెట్టిన అన్నదాతలు, ఆశించిన దిగుబడి రాక అప్పులు తీర్చలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండుటెండల్లోనూ మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ నుంచి గోదావరి జలాలను వివిధ కాలువల ద్వారా విడుదల చేసి చెక్‌డ్యామ్‌లు, చెరువులు, కుంటలను నింపేవారని గుర్తుచేశారు. హల్దీవాగు, కూడవెల్లి వాగు, సంగారెడ్డి, రామాయంపేట, జగదేవ్‌పూర్ కాలువల ద్వారా సాగునీటిని అందించి, నిజాంసాగర్, మిడ్‌మానేరు వరకు నీటిని చేరవేసిన ఘనత గత ప్రభుత్వానిదని అన్నారు. ప్రస్తుతం కాళేశ్వరం, గోదావరి నదిలో వందల టీఎంసీల నీరు వృథాగా పోతున్నా సాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులు, కాలువలను వినియోగంలోకి తీసుకురాకపోవడంతో నీరు వృథా అవుతుండగా, రైతుల పొలాలు మాత్రం ఎండిపోతున్నాయని విమర్శించారు. ఇది ఎల్‌నినో తెచ్చిన కరువు కాదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ విధానాల వల్ల రైతులకు ఎదురైన కరువని ఘాటుగా వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించేందుకు సంబంధిత ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాలని ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. వరి, పత్తి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. రైతు లేనిదే రాజ్యం లేదు.. దేశానికి అన్నం పెట్టే అన్నదాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత, ప్రస్తుత కరువు పరిస్థితుల్లో రైతుల కష్టాలను మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే వేలాది మంది రైతులతో కలిసి రాజీవ్ రహదారిని దిగ్బంధిస్తామని, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ ను కరువు మండలం గా ప్రకటించాలి

- అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం
- కరువు మండలంగా ప్రకటించకుంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని సైతం ముట్టడి చేస్తాం

ప్రజా వాయిస్, తిమ్మాపూర్ (నవంబర్ 02):



కరీంనగర్ జిల్లా లోని తిమ్మాపూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణిలో బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలాన్ని ప్రభుత్వం త్వరగా కరువు మండలంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయాన్ని సైతం ముట్టడి చేస్తాం అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...

పల్లెకు కొత్త కళ.. ప్రజలకు వారపు సంత సందడి.!

లాల్ తండాలో ప్రతి సోమవారం నిర్వహణ

స్థానికంగానే కొనుగోళ్లు, అమ్మకాలు

మాజీ జెడ్పిటిసి బానోతు మాతృనాయక్, సర్పంచ్ తేజావత్ ఆండాలు చొరవతో అందుబాటులోకి కొత్త సౌకర్యం

ప్రజా వాయిస్, మోతె, నవంబర్ 02:-



గ్రామంలోనే నిత్యావసర సరుకులు లభిస్తే.. కొనుగోళ్లకు దూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులు తప్పితే.. ఆ సౌకర్యం గ్రామీణులకు ఎంతో మేలు చేస్తుంది. ఇదే ఆలోచనతో సూర్యాపేట జిల్లా మోతె మండలం లాల్ తండా గ్రామంలో నూతన వారపు సంతకు శ్రీకారం చుట్టారు. మాజీ జెడ్పిటిసి బానోతు మాతృనాయక్, గ్రామ సర్పంచ్ తేజావత్ ఆండాలు, సోమవారం సంతను ప్రారంభించారు.

ప్రతి సోమవారం సంత సందడి

ఇకపై ప్రతి సోమవారం లాల్ తండాలో వారపు సంత నిర్వహించనున్నారు. కూరగాయలు, నిత్యావసర సరుకులు, ఇతర వస్తువులు ఒకేచోట అందుబాటులోకి రానున్నాయి. గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఇక్కడే కొనుగోళ్లు, అమ్మకాలు చేసుకునే అవకాశం కలగనుంది.

వ్యాపారులకు ఉపాధి.. గ్రామానికి ప్రయోజన

వారపు సంత ఏర్పాటు స్థానిక వ్యాపారులకు కొత్త అవకాశాలను కల్పించనుంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార లావాదేవీలు పెరిగి స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు దోహదపడనుంది. గ్రామంలోనే సంత అందుబాటులోకి రావడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సౌకర్యం కల్పించిన మాజీ జెడ్పిటిసి మాతృనాయక్, సర్పంచ్ తేజావత్ ఆండాలుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు సాలమ్మ సైదులు, మాజీ సర్పంచ్ భద్రమ్మ బాలాజీ, కీలుగాని వెంకన్న, బానోతు శీను (పంతులు) ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కార్మికులను తొలగిస్తే ఉద్యమం ఉధృతం చేస్తాం

డిసిహెచ్ఎస్ కు కార్మికులు వినతి పత్రం సమర్పణ..
జహీరాబాద్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ కార్మికులను తొలగించరాదు..
సిఐటీయు సహాయ కార్యదర్శి,హాస్పిటల్ యూనియన్ సిఐటీయు అధ్యక్షుడు ఎస్.మహిపాల్..

ప్రజా వాయిస్ జహీరాబాద్:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో 208 బెడ్స్ ఆక్యుపెన్సి కోసం గతంలో కార్మికులను తీసుకున్నాడం జరిగింది. కానీ ప్రస్తుతం 208 ఆక్యుపెన్సి కాదు కానీ ఇప్పుడు 100 బెడ్స్ ఆధారంగానే కార్మికులకు వేతనాలు వస్తున్నాయని కాంట్రాక్టర్ చెబుతూ కార్మికులను తగ్గించాలని ఆలోచిస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారని ఇది సరైనది కాదని డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్ ను కార్మికులు కోరారు.అంతేకాక హాస్పిటల్ పరిసరాలు ప్రస్తుతం ఉన్న కార్మికులే పనిచేయడానికి సరిపోక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని, మళ్ళీ కార్మికులను



తొలగిస్తామని, వేతనాలు రావడం లేదని చెప్పడం దుర్మార్గమని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, హాస్పిటల్ యూనియన్ సిఐటియు అధ్యక్షుడు ఎస్.మహిపాల్ అన్నారు.అంతేకాకుండా సమస్యపై సోమవారం డిసిహెచ్ఎస్ హాస్పిటల్ జిల్లా అధికారి శ్రీధర్ కు విన్నవించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ ఇదే కారణం చెబుతూ ఇప్పటి వరకు సెప్టెంబర్ వేతనాలు కూడా ఇవ్వలేదని, ఉన్న కార్మికులను తొలగించకుండా చూడాలని ఈ కార్మికులను తొలగిస్తే ఇబ్బందులు పడి రోడ్డున పడే అవకాశం ఉందని కార్మికులు రోడ్డు మీద పడడమే కాదు కార్మిక కుటుంబాలు ఇబ్బందులకు గురవుతాయని అన్నారు. అదేవిధంగా గత అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని కార్మికులను యధావిధిగా కొనసాగించాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం స్పందించిన డిసిహెచ్ఎస్ పైస్థాయి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సిఐటియు హాస్పిటల్ ప్రధాన కార్యదర్శి ఎలీషా, నాయకులు గోపాల్, వసీం, హాస్పిటల్ కార్మికులు తదితరులు ఉన్నారు..

రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రం

మధ్య దళారుల మోసాలకు తావులేకుండా ప్రభుత్వ మద్దతు ధర అందించడమే లక్ష్యం
ఎస్కేజేవై నేచర్ గ్రీన్ ఎఫ్పీవో మేనేజింగ్ డైరెక్టర్ డి. శైలజ పుట్టల తెలిపారు

ప్రజావాయిస్ - వేములపల్లి:

నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎస్కేజేవై నేచర్ గ్రీన్ ఎఫ్పీవో మేనేజింగ్ డైరెక్టర్ పుట్టల శైలజ తెలిపారు.ఆమనగల్లు ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని దొండ నిర్మల వ్యవసాయ భూమిలో ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు విక్రయించి మోసపోకుండా, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను నేరుగా పొందేలా కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు.ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల రైతులు తమ ధాన్యాన్ని ఈ కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలోనే ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మధ్య దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని పుట్టల శైలజ కోరారు.



టేక్మాల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేత..
తెలంగాణ రక్షణ సేన సమితి మండల ఇంచార్జ్ బొబ్బిలి సుధాకర్..

ప్రజా వాయిస్ టేక్మాల్:

టేక్మాల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రక్షణ సేన సమితి మండల ఇంచార్జ్ బొబ్బిలి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టేక్మాల్ మండల పరిధిలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎంతో ఆశతో



అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రకృతి సహకరించకపోవడంతో పంటలు దెబ్బతిని తీవ్ర ఆర్థిక నష్టాలు వాటిల్లుతున్నాయని పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు ఆశించిన దిగుబడులు రాక ఆందోళన చెందుతున్నారని తెలిపారు.వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా బతుకుతున్న రైతులు పంట నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే క్షేత్రస్థాయిలో పంట నష్టాలపై సమగ్ర పరిశీలన చేపట్టాలని కోరారు.టేక్మాల్ మండలంలోని వ్యవసాయ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, పంట నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయాన్ని త్వరితగతిన అందించి, వ్యవసాయ రంగాన్ని నమ్ముకొని జీవిస్తున్న రైతు కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు.ప్రభుత్వం ఈ విషయంపై సానుకూలంగా స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన సమితి మండల ఇంచార్జ్ బొబ్బిలి సుధాకర్ ప్రజావాణి ద్వారా అధికారులను కోరారు.



చదువుకున్న బడికి చిరు కానుక.. జ్ఞాపకాల బడిలో మళ్లీ కలిసిన 2002 బ్యాచ్!

ప్రజా వాయిస్/మోమిన్‌పేట్

చదువుకున్న పాఠశాలను మరువకుండా, విద్యాబుద్ధులు నేర్పిన బడికి తమ వంతు సేవ చేయాలనే సంకల్పంతో 2002 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. తాము బాల్యంలో విద్యనభ్యసించిన పాఠశాల ప్రహరీ గోడకు గేట్ సదుపాయాన్ని ఏర్పాటు చేసి తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనందంగా గడిపారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదగిరి, అరుణ్ కుమార్, రాజేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, నర్సింలు, హరిహరన్ రెడ్డి, ఎజాస్, బషీర్, రాములు, చంద్రశేఖర్, ఫారుక్, ఖాలేద్, సునీల్, శ్రీనివాస్, సురేష్, జాఫర్ అలీ, సి. రాములు, ఆనంద్, శోభన్ బాబు, అరవింద్ గౌడ్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశం

కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీలు స్వీకరించి జిల్లా అధికారులకు కలెక్టర్ కీలక మార్గదర్శకాలు
మాండగడలో వంతెన మరియు పాఠశాల షెడ్డు పనులు పూర్తి చేయడంతో కలెక్టర్‌కు గ్రామస్థుల సన్మానం
నవంబర్ 15 వరకు నిర్వహించే జనజాతీయ గౌరవ దివస్ వేడుకల పోస్టర్లు మరియు షెడ్యూల్ విడుదల





ప్రజా వాయిస్, /ఆదిలాబాద్

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందే ప్రతీ ఫిర్యాదును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన అర్జీలు స్వీకరించిన అనంతరం ఎంపీడీవోలు, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో సమస్యల మూలాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. కాగా మాండగడ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వంతెన, పాఠశాల షెడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయించినందుకు గ్రామ సర్పంచ్ బాధ రవీందర్, గ్రామస్తులు కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నవంబర్ 1 నుండి 15 వరకు నిర్వహించే జనజాతీయ గౌరవ దివస్ ఉత్సవాల పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. గిరిజన సంస్కృతి, స్వాతంత్ర్య పోరాట త్యాగాలపై అవగాహన కల్పిస్తూ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని విద్యా, గిరిజన సంక్షేమ శాఖల అధికారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జెడ్పీ సీఈవో రవి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మైలార్దేవపల్లి పోలీస్ స్టేషన్

లక్ష్మీగూడలో ఎనిమిదేళ్ల బాలుడి అనుమానాస్పద మృతి

ఇంట్లో ఉరివేసుకున్న స్థితిలో చిన్నారి మృతదేహం గుర్తింపు
ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి
మృతికి గల కారణాలపై మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల దర్యాప్తు

ప్రజావాయిస్// రాజేంద్రనగర్:



మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడలో ఎనిమిదేళ్ల బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా విషాదం నింపింది.పోలీసుల వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌కు చెందిన సూరజ్ సింగ్,ప్రియా సింగ్ దంపతులు కాటేదాన్‌లోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్నారు.నవంబర్ 1 న ఆదివారం తల్లిదండ్రులు విధులకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఎనిమిదేళ్ల కుమారుడు, ఐదేళ్ల కుమార్తె ఉన్నారు.ఈ క్రమంలో బాలుడు ఇంట్లో ఉరివేసుకున్న స్థితిలో కనిపించడంతో సమాచారం పోలీసులకు అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు పరిశీలించి పంచనామా నిర్వహించారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు.బాలుడి మృతికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



బజార్‌హత్నూర్ ఆదర్శ పాఠశాలలో ఘనంగా మాక్ పార్లమెంట్ నిర్వహణ

సభ కార్యకలాపాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించిన విద్యార్థుల ప్రతిభ.
ప్రజాస్వామ్య విలువలు, చట్టసభల పనితీరుపై అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు
ఉత్సాహంగా పాల్గొని వివిధ రాజకీయ నాయకులు, మంత్రుల పాత్రలు పోషించిన వైనం

ప్రజా వాయిస్, బజార్‌హత్నూర్ / బోథ్ నియోజకవర్గం

బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో 'మాక్ పార్లమెంట్' (నమూనా పార్లమెంట్) కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. పార్లమెంటు లేదా అసెంబ్లీ సమావేశాలు జరిగే తీరును, అధికార, ప్రతిపక్షాల మధ్య జరిగే చర్చలు, బిల్లుల ప్రవేశపెట్టడం వంటి అంశాలను విద్యార్థులు ఎంతో ప్రతిభావంతంగా ప్రదర్శించి అభినందనలు అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే చట్టసభల నిర్వహణ విధానం, రాజ్యాంగ పరిజ్ఞానం, వాదనల సరళిని తెలుసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. వివిధ మంత్రిత్వ శాఖలు, స్పీకర్, అధికార-ప్రతిపక్ష నాయకుల పాత్రలను పోషించిన విద్యార్థులు తమ వాదనలతో సభను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు.



ఉచిత బస్సు సౌకర్యం కలగానే మిగిలింది

కల్లూరు, సర్వరాజుపూర్‌లకు ఆర్టీసీ బస్సులు నడపాలి
ప్రజావాణిలో మాజీ సర్పంచ్ అంజయ్య వినతి

ప్రజా వాయిస్,కోరుట్ల:



ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణం కల్లూరు గ్రామానికి కలగానే మిగిలిపోయిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కోరుట్ల మండల పరిషత్ ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. రాయికల్ – సర్వరాజుపూర్ – కల్లూరు – కోరుట్ల మార్గంలో రోజుకు కనీసం 4 ట్రిప్పులు బస్సులు నడపాలని కోరారు. కేవలం మోడల్ స్కూల్ కోసమే నడిపే బస్సులతో గ్రామానికి ప్రయోజనం లేదన్నారు. అలాగే గ్రామంలోని సర్కారు భూములకు సర్వే చేసి ఆక్రమణలకు గురికాకుండా చూడాలని రెవెన్యూ అధికారులను కోరారు.



ఆపదలో నేనున్నానంటూ అండగా నిలుస్తున్న సర్పంచ్.. పేద కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం!

మరణంలోనూ మానవత్వం చాటుకున్న సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య!

ప్రజా వాయిస్/మోమిన్‌పేట్

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్నారు కేసారం గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామానికి చెందిన మొగ్దుంపురం సంగయ్య ఆదివారం రాత్రి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ కిష్టయ్య వెంటనే స్పందించారు. తన సొంత నిధుల నుంచి రూ.5,000 ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు.కష్టకాలంలో బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని మరోసారి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్బాస్, ప్రవీణ్, ఆనందం, లాయక్ అలీ, సుభాష్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.



టిడబ్ల్యూజెఎఫ్ మండల నూతన కమిటీ ఏర్పాటు

అధ్యక్షుడిగా షాబుద్దీన్.. ఉపాధ్యక్షుడిగా కృష్ణ

ప్రజావాయిస్ / నవాబుపేట:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నవాబుపేట మండల నూతన కమిటీని సోమవారం శ్రీ సాయి గార్డెన్‌లో జిల్లా అధ్యక్షుడు రామచందర్ ఆధ్వర్యంలో ప్రకటించారు.మండల అధ్యక్షుడిగా షాబుద్దీన్, ఉపాధ్యక్షుడిగా కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా విష్ణువర్ధన్, కార్యదర్శులుగా ప్రశాంత్, హరీష్, కోశాధికారిగా రాములు, సలహాదారుడిగా సుదర్శన్‌ను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులు జర్నలిస్టుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. వారికి పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు.



వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పంటను దళారులకు అమ్మి మోసపోవద్దు

వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

జిన్నారం ప్రజావాయిస్

రైతులు పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు సోమవారం నాడు జిన్నారం మున్సిపల్ పరిధిలోని జిన్నారంసొలకపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఒడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక కౌన్సిలర్లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని విక్రయించి, రైతులు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులు ఎవరికీ మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధరను పొందేలా చర్యలు తీసుకోవాలని, అందుకోసం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.దళారుల బారినపడి రైతులు నష్టపోకుండా ఉండేందుకే ప్రభుత్వం గ్రామస్థాయిలోనే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు.రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ముందు సరిగ్గా ఆరబెట్టి, నాణ్యతా ప్రమాణాలు (తేమ శాతం తక్కువగా ఉండేలా) ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్వింటాలు ధాన్యానికి తగిన మద్దతు ధర నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి కో ఆప్షన్ నెంబర్ శ్రీనివాసరెడ్డి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి ముప్పు.. ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలి

ఇంకుడు గుంతల పనులను ప్రారంభించిన సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్

ప్రజా వాయిస్ - వేములపల్లి:

జల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతుగా నీటి పొదుపునకు కృషి చేయాలని వేములపల్లి గ్రామ సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ అన్నారు.సోమవారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా జలసిరి కార్యక్రమం కింద చేపట్టిన కమ్యూనిటీ సోక్‌పిట్ (ఇంకుడు గుంత) పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, బోరుబావుల వద్ద బోర్‌వెల్ రీఛార్జ్ పిట్‌లను నిర్మించుకోవాలని సూచించారు. వృథాగా బయటకు వెళ్లే నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకింపజేయడం వల్ల భూగర్భ జలమట్టం పెరిగేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరతను కొంతవరకు నివారించవచ్చన్నారు.ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా జల సంరక్షణకు కల్పిస్తున్న అవకాశాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ నీటి ప్రాధాన్యతను గుర్తించి జల సంరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, ఏపీవో శ్రీనివాస్ రెడ్డి, ఈసీ బాలునాయక్, ఎంపీవో లలిత, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, తులసి తదితరుల



ప్రేమాదకరంగా కట్టెలపై కరెంటు తీగలు..

స్తంభాలు వేయాలని ప్రజావాణిలో రైతు వినతి

వ్యవసాయ బోరుకు కర్రల సాయంతో విద్యుత్ సరఫరా.. పొంచి ఉన్న ప్రమాదం

పెద్దశంకరంపేట ప్రజావాణిలో అధికారులకు మల్కాపూర్ రైతు దినేష్ పటేల్ ఫిర్యాదు

స్తంభాల కోసం గతంలో డీడీలు చెల్లించినా పట్టించుకోని విద్యుత్ అధికారులు

వెంటనే స్పందించి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

ప్రజా వాయిస్ పెద్దశంకరంపేట:

పెద్దశంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన రైతు దినేష్ పటేల్ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. తన వ్యవసాయ బోరుకు ప్రమాదకరంగా



కట్టెలపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించి, తక్షణమే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు.ఈ సందర్భంగా దినేష్ పటేల్ మాట్లాడుతూ.. తన పొలంలోని వ్యవసాయ బోరుకు కరెంటు కనెక్షన్ ఉందని, కానీ సరైన స్తంభాలు లేకపోవడంతో కట్టెల (కర్రల) ఆధారంగా విద్యుత్ తీగలను లాగారని తెలిపారు. దీనివల్ల పొలంలో పనులు చేసేటప్పుడు ఎప్పుడైనా ప్రాణాపాయం జరిగే ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాల కోసం గతంలోనే సంబంధిత డీడీలు (ణణ) చెల్లించినప్పటికీ అధికారులు ఏమాత్రం స్పందించలేదని, కనీసం ఆ వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆయన వాపోయారు.రైతుల ప్రాణాలతో చెలగాటమాడకుండా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించాలని ఆయన కోరారు. ప్రాణసంకటంగా మారిన ఆ కరెంటు తీగలను తొలగించి, పక్కాగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా, తమ వ్యవసాయ పనులకు ఆటంకం కలగకుండా చూడాలని దినేష్ పటేల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పాపన్నపేట మండలంలో ఐకేపీ కేంద్రాల వద్ద కానరాని అధికారులు:? ఆందోళనలో రైతన్నలు?

సకాలంలో కాంట వేయాలంటున్న రైతన్నలు....

వడ్లు ఎండబెట్టి పది రోజులు గడుస్తున్న ఒక్క అధికారి కూడా రాని వైనం....

ప్రజా వాయిస్.పాపన్నపేట:

మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఇందిరా క్రాంతి పథం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అధికార యంత్రాంగం సరిగా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యానికి రక్షణ లేక, ప్రక్రియ ముందుకు సాగక రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం - ఆగని నిరీక్షణ

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రోజులు గడుస్తున్నా, కేంద్రాల వద్ద పర్యవేక్షణ చూసుకోవాల్సిన అధికారులు లేదా సిబ్బంది సరిగా రావడం లేదని



రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమ శాతం కొలవడం, గోనె సంచుల పంపిణీ, కాంటా (తూకం) వేసే ప్రక్రియల్లో స్పష్టత లేకపోవడంతో పగలు, రాత్రి తేడా లేకుండా ధాన్యం రాశుల వద్దే కావలి కాయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అసని తుఫాన్ / వాతావరణ ముప్పు భయం

మరోవైపు వాతావరణంలో వస్తున్న మార్పులు, అకస్మాత్తుగా వర్షాలు కురిసే అవకాశాలు ఉండటంతో రైతుల్లో ఆందోళన మరింత ఎక్కువవుతోంది. కొనుగోలు కేంద్రాల్లో తగినంత సంఖ్యలో తార్పాలిన్ కవర్లు (రక్షణ పరదాలు) కూడా అందుబాటులో లేకపోవడంతో, వర్షం వస్తే ధాన్యం తడిసి ముద్దవుతుందేమోనని భయపడుతున్నారు.

వెంటనే స్పందించాలి: రైతుల విజ్ఞప్తి

సమయానికి తూకాలు వేయకపోవడం, లారీలు, రవాణా సౌకర్యం వేగంగా కల్పించకపోవడం వల్ల రోజులు తరబడి కేంద్రాల వద్దే వేచి చూడాల్సి వస్తోందని రైతులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పాపన్నపేట మండల పరిధిలోని ఐకేపీ కేంద్రాలను స్వయంగా పరిశీలించాలని కోరుతున్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, తమకు మద్దతు ధర దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు



తుక్కాపూర్: పారిశుద్ధ్య కార్మికులకు రూ.20 లక్షల ఇన్సూరెన్స్ పత్రాల పంపిణీ

తొగుట, ప్రజా వాయిస్:

తుక్కాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం రూ. 20 లక్షల ఇన్సూరెన్స్ పత్రాలను గ్రామ సర్పంచ్ చిక్కుడు (మాస్టి) కళావతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిత్యం శ్రమిస్తున్న కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ బీమా సౌకర్యం కల్పించారు.విధుల్లో ఉన్నప్పుడు అనుకోని ప్రమాదాలు జరిగినా, లేదా కుటుంబ పెద్ద ప్రాణాలు కోల్పోయినా ఈ ఇన్సూరెన్స్ ద్వారా కుటుంబానికి ఘనమైన ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిక్కుడు (మాస్టి) కళావతి, పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, ఉప సర్పంచ్ బోయిని కవిత, వార్డు సభ్యులు గొడుగు శ్రీశైలం ముదిరాజ్, లింగాల మహేష్, సింధు మహేష్, కారోబార్ వులేంగల యాదగిరి, పారిశుద్ధ్య కార్మికులు బరంకల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



హాలియా మునిసిపాలిటీ, మూడో వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వర్ర వెంకట్ రెడ్డి పరామర్శించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్

ప్రజా వాయిస్ : హాలియా : నవంబర్ 02:

హాలియా పట్టణం, మూడో వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వర్ర వెంకట్ రెడ్డి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొంది వారి నివాసంలో విశ్రాంతి పొందుతున్నారన్న విషయాన్ని తెలుసుకొని పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ నియామకం

న్యాల్కల్ మండల అధ్యక్షుడిగా సోన్నాయిల సంసోన్ మాదిగ ఎన్నిక..

జయరాజ్ మాదిగ అధ్యక్షతన మండల అధ్యక్షుని నియమించిన వైనం..

ప్రజా వాయిస్ జహీరాబాద్:

జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్ మండలంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం న్యాల్కల్ లో ఎంఎమ్మెస్పి జిల్లా నాయకులు జయరాజ్ మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైసగళ్ల భుచేంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, మరియు అబ్రహం మాదిగ ఎంఎమ్మెస్పి మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్గొని న్యాల్కల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా సోన్నయిలా సంసోన్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు న్యాల్కల్ అన్ని గ్రామ కమిటీలు ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్పీ విద్యార్థి కమిటీలు పూర్తిచేసుకుని భవిష్యత్తు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని, నవంబర్ 20 లోపు విద్యార్థి కమిటీలు పూర్తి చేసుకోవాలని, అదేవిధంగా అసమానతలు లేని సమాజం నిర్మాణానికి పాటుపడుతూ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉల్లాస్ మాదిగ, జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్, నిర్మల్ మాదిగ మొగుడంపల్లి అధ్యక్షుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..



దౌల్తాబాద్ తహసిల్దార్‌గా ఉదయశ్రీ బాధ్యతల స్వీకరణ

ప్రజలకు అందుబాటులో ఉంటూ భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ప్రజా వాయిస్ దౌల్తాబాద్, నవంబర్ 2 :

దౌల్తాబాద్ మండల నూతన తహసిల్దార్‌గా ఉదయశ్రీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం తహసిల్దార్‌గా పనిచేసిన చంద్రశేఖర్ రావు పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో ఉదయశ్రీ నియమితులయ్యారు. గతంలో ఆమె సిద్దిపేట అర్బన్ తహసిల్దార్‌గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఉదయశ్రీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల, రైతుల పట్ల అధికారులు అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ రెవెన్యూ సేవలు పారదర్శకంగా, సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యంగా, రెవెన్యూ సేవల్లో జవాబుదారీతనం, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

విలోచవరం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

సర్పంచ్ కొండ ప్రేమలత రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామీణులకు వైద్య సేవలు



ప్రజా వాయిస్ మంథని

మండలం విలోచవరం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొండ ప్రేమలత రాజేందర్ ఆధ్వర్యంలో శ్రీ వైద్య ఫౌండేషన్ మంథని చైర్మన్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధార్థి సతీష్ కుమార్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కరీంనగర్ సన్ రైస్ ఆసుపత్రి, మంథని పటేల్ ఐ కేర్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా రక్తపోటు, మధుమేహం, ఈసీజీ, 2డీ ఎకో, కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామస్తులకు వైద్య సేవలు అందించడంలో సహకరించిన వైద్య సంస్థలు, నిర్వాహకులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

కరువు కారణంగా ఎండిపోయిన పంటల వివరాలను వ్యవసాయ కార్యాలయానికి వివరాలు ఇవ్వండి

వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్



ప్రజా వాయిస్.. వీపనగండ్ల

వీపనగండ్ల మండలాన్ని ప్రభుత్వం కరువు మండలాల జాబితాలో చేర్చిన నేపథ్యంలో, మండలంలోని ప్రజాప్రతినిధులకు, రైతు సోదరులకు వ్యవసాయ శాఖ కు ఎండిపోయిన పంట వివరాలు ఇవ్వండి, అని వ్యవసాయ అధికా డాకేశ్వర్ గౌడ్ తెలిపారు. మండల పరిధిలో నీటి ఎద్దడి లేదా కరువు పరిస్థితుల కారణంగా సాగు చేసిన పంటలు ఎండిపోయిన రైతులు వెంటనే తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో)కి సమాచారం ఇవ్వాలి అని వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తెలిపారు.

రైతులు తెలియజేయవలసిన వివరాలు:

రైతు పేరు,గ్రామం పేరు,సాగు చేసిన పంట పేరు,మొత్తం సాగు విస్తీర్ణం (ఎకరాల్లో) ఎండిపోయిన పంట విస్తీర్ణం (ఎకరాల్లో),రైతు మొబైల్ నంబర్,పంట నష్టానికి సంబంధించిన ఫోటోలు (అందుబాటులో ఉంటే),గ్రామ ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు ఈ సమాచారాన్ని సంబంధిత గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించి, పంట నష్టం వివరాల సేకరణకు సహకరించగలరని అని ఆయన అన్నారు.రైతుల నుంచి అందిన వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు సమర్పిస్తారు.గమనిక: పంట నష్టం వివరాలను వీలైనంత త్వరగా సంబంధిత గ్రామ ఏఈవో లకు తెలియజేయగలరని వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తెలిపారు.



ఉపసర్పంచ్ పిత్తమూర్తి చెదలు సోమయ్య కు కాంగ్రెస్ నేతల నివాళి

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి

రాయపర్తి మండలం కేశవపురం గ్రామంలో విషాదం.. అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి మండల కాంగ్రెస్ శ్రేణులు

రాయపర్తి, /ప్రజా వాయిస్

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మండలంలోని కేశవపురం గ్రామంలో పర్యటించారు. కేశవపురం గ్రామ ఉపసర్పంచ్ తండ్రిగారైన చెదలు సోమయ్య (గ్రామ పెద్ద) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు కేశవపురం గ్రామానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను, ఉపసర్పంచ్ ను పరామర్శించి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

హాజరైన ముఖ్య నాయకులు:

నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణా రెడ్డి, కోలన్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెండ్లి మహేందర్ రెడ్డి, కేశవపురం గ్రామ సర్పంచ్ గజే సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రజారోగ్య వ్యవస్థను నిర్వీర్యం చేసిన కల్వకుంట్ల కుటుంబం

కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు

తండ్రీకొడుకుల బాధ్యతారాహిత్యంతోనే పేదలకు అన్యాయం

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారీగా పెరిగిన వైద్య సేవలు, ఓపీ, డెలివరీలు



ప్రజా వాయిస్, కోరుట్ల:

కోరుట్ల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఇద్దరూ ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు ఆరోపించారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆయన సోమవారం సందర్శించి, వైద్య బృందం, సిబ్బంది, రోగులతో మాట్లాడారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. 2023 ఎన్నికల సందర్భంగా ఆసుపత్రిని అసంపూర్తిగా ఉన్నప్పుడే హడావిడిగా ప్రారంభించారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో కేవలం 7 మంది డాక్టర్లు మాత్రమే ఉండేవారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వారి సంఖ్య 13కి పెరిగిందని తెలిపారు. గతంలో 5 నుంచి 6 వేలుగా ఉన్న ఓపీ సేవలు ప్రస్తుతం 9 నుంచి 10 వేలకు చేరాయని, అక్టోబర్ నెలలోనే 10,189 ఓపీ సేవలు, 1,100 మందికి ఇన్ పేషెంట్ సేవలు, 108 డెలివరీలు, 895 డయాలసిస్ సేవలు, టీ-హబ్ ద్వారా 17 వేల మందికి రక్త పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్లు రిజ్వాన్ పాషా, మేడిపల్లి శేఖర్ రెడ్డి, రహీం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అంగన్వాడీల మహా ధర్నా - కలెక్టరేట్ ముట్టడి

రూ. 18 వేల వేతనం చెల్లించాలని డిమాండ్

కలెక్టర్ బి. సత్యప్రసాద్‌కు వినతిపత్రం సమర్పణ

ప్రజా వాయిస్, జగిత్యాల:

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించి ముట్టడించారు. అనంతరం కలెక్టర్ బి. సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్ మాట్లాడుతూ... ఎన్నికల హామీ ప్రకారం అంగన్వాడీలకు రూ. 18 వేల వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పీఎఫ్, హెల్త్ కార్డులు, రూ. 25 లక్షల బీమా, రూ. 10 వేల పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బిఎల్ఓ విధుల నుంచి మినహాయింపునిచ్చి పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



12వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

జిన్నారం ప్రజావాయిస్

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ శంకుస్థాపన చేశారు. వార్డు కౌన్సిలర్ ఆకుల మాధవి ఆధ్వర్యంలో సుమారు రూ.5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనులకు ఆయన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు కత్తుల రమేష్, ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, కాంట్రాక్టర్ పద్మారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి నూతన బోరు ఏర్పాటు

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోరు పనులకు శ్రీకారం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న చైర్మన్ కుమార్ గౌడ్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

జిన్నారం ప్రజావాయిస్

గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మ దేవాలయం వద్ద నూతన బోరు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. సంఘం సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై బోరు పనులను ప్రారంభించారు. దేవాలయ నిర్మాణంతో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో భాగంగా ఈ బోరు ఏర్పాటు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అర్హుల గుర్తింపునకు క్షేత్రస్థాయి పరిశీలన!

డిప్యూటీ తహశీల్దార్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వెరిఫికేషన్



ప్రజా వాయిస్/మోమిన్‌పేట్

వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని పాత కొల్కుంద గ్రామంలో రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారుల జాబితాను డిప్యూటీ తహశీల్దార్ సురేష్ కుమార్ పరిశీలించారు. నిజమైన అర్హులను గుర్తించి పారదర్శకంగా లబ్ధి చేకూర్చేందుకే ఈ క్షేత్రస్థాయి వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.